వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 14, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




## పదేళ్లుగా పూర్తికాని పంచాయతీ భవనం



8లో..

వడగండ్లతో దెబ్బతిన్న పంటలు

యార్డులో తడిసిన వరిధాన్యం

కన్నీటి పర్యంతమైన రైతులు

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



# వడగండ్ల బీభత్సం

2లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాలో పలుచోట్ల వడగండ్ల వర్షం ఈదురుగాలులతో బీభత్సం సృష్టించింది. ఆదివారం మధ్యాహ్నం కురిసిన వడగండ్ల వర్షంతో జిల్లాలోని లింగాలఘణపురం, రఘునాథపల్లి, దేవరుప్పుల, చిల్పూర్‌తోపాటు తదితర ప్రాంతాల్లో వడగండ్ల వర్షం రైతులను నట్టేటా ముంచింది. అలాగే జనగామ వ్యవసాయ మార్కెట్‌యార్డులో వడగండ్ల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయ్యింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనగామ మండలం పెంబర్తి, ఎల్లంలతోపాటు తదితర గ్రామాలలో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షంతో వరిపంట భారీగా నష్టపోయిందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అదేవిధంగా జిల్లాలోని పలు మండలాల్లోని మామిడితోటల్లో కాయలు నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిసింది.



2లో..

సన్నబియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

బియ్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం..

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు

వాంకుడోతు సమ్మక్క ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేసిన శ్రీధర్‌బాబు



# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఆదివారం కాటారం మండలం, కొత్తపల్లి తండా గ్రామ నివాసి అయిన వాంకుడోతు సమ్మక్క ఇంట్లో సన్నబియ్యంతో చేసిన బోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ కార్డులున్న నిరుపేదల కుటుంబాలు సన్నబియ్యం ఆహారాన్ని భుజించాలనే సంకల్పంతో ఉగాది పండుగ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సన్నబియ్యం పంపిణిని ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాంకు డోతు సమ్మక్క కుటుంబ సభ్యులతో ముకాముఖీ.మాట్లాడారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయి, దొడ్డు బియ్యానికి సన్నబియ్యానికి తేడా ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పేదలు కడుపునిండా సన్నబియ్యంతో భోజనం చేయాలని అందుకు సన్న రకం ధాన్యం అవసరమని భావించిన ప్రభుత్వం సన్నరకం ధాన్యం సాగు చేసిన రైతులకు బస్తాకు రూ.500 బోనస్ చెల్లించినట్లు తెలిపారు.



# బయ్యక్కపేటలో పెద్దపులి సంచారం

2లో..



ఆవుల గుంపుపై దాడి, ఓకటి దుర్మరణం, మరొకదానికి గాయాలు

ముసలమ్మపెంట గూడెంలో దుర్ఘటన

పెద్దవాగును చుట్టుముట్టిన అటవీశాఖ అధికారులు

అడుగులు గుర్తించిన ఫారెస్టు అధికారులు

భయంతో పరారైన పశుల కాపరీ

తాడ్వాయి, ప్రభాతవార్త, : ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలంలో మరోక సారిపెద్దపులి సంచరించి కలకలం రేపింది. బయ్యక్కపేట సమీపంలోని ముసలమ్మపెంట గొత్తెకోయగూడెంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. బయ్యక్కపేట సమీపంలో భూపాలపెల్లివెల్లె ప్రదాన రహదారికి సమీపాన ఉన్నటువంటి ముసలమ్మపేట గొత్తెకోయ..

# జిల్లాలో వడగండ్ల బీభత్సం



మొదటిపేజీ తరువాయి

అకాల రాళ్లవర్షంతో రైతులకు జరగరాని నష్టం వాటిల్లిందని, అధికారులు పంటనష్టం ను సర్వేద్వారా అంచనా వేయనున్నట్లు తెలిపారు. ఈదురుగాలులతో పలుచోట్ల రోడ్లపై చెట్లు నేలకూలడంతోపాటు విద్యుత్ తీగలు తెగిపోయాయి. జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ఈదురుగాలుతో కూడిన వర్షంతో అకస్మాత్తుగా విద్యుత్ వైరు తెగిపడడంతో స్థానికులు అప్రమత్తమై విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా విద్యుత్‌సరఫరా నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు.

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి, లింగంపతల్లి, బొంతగట్టునాగారం తదితర చుట్టు గ్రామాలలో ఈదురుగాలులతో కురిసిన భారీ వడగండ్ల వర్షంతో చేతికి అందేపంట నేలపాలైందని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.

### వడగండ్ల వాన బీభత్సంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి..:

జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కురిసిన ఈదురుగాలులతో కూడిన భారీ వడగండ్ల వర్షం కురిసిన నేపథ్యంలో ఈవిషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించిరెవెన్యూ, అగ్రికల్చర్, అధికారులకు కీలక ఆదేశాలు జారీచేసివడగళ్లకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రాథమిక నివేదిక అందించాలని తెలిపారు. రైతులు ఎవరు అధైర్యపడవద్దు అని, ఈ రోజు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని లింగాలఘనపూర్, రఘునాథపల్లి మండలాల్లో గాలివాన, వడగండ్ల వాన పంటలను అతలాకుతలం చేసింది. దీంతో వెంటనే స్పందించిన మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులను



అప్రమత్తం చేశారు. అకాల వర్షాలు, వడగళ్లకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మార్కెట్లోకి వచ్చిన పంట ఉత్పత్తులను జాగ్రత్తగా కాపాడాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ఉత్పత్తులను వెంటనే గోదాములకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో నేడు, రేపు, ఎల్లుండి కూడా పలు ప్రాంతాల్లో తేలకపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ రైతులు ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.






# బయ్యక్కపేటలో పెద్దపులి సంచారం



మొదటిపేజీ తరువాయి



గిరిజనులు నివశిస్తున్నారు. ఆవుల గుంపును మేతకోసం సమీప అడవిలోకి యజమాని తోలుకుని వెల్తాడు. అప్పటికె చెట్టపొదల్లొ మాటువేసి ఉన్నపెద్దపులి ఆకస్మాత్తుగా ఆవులగుంపుపై డాడికి దిగింది. ఆవులు, ఎద్దులు దూడలు చెల్లాచెదురై అడవిలో పరుగులు తీశాయి. పశుల అ రుపులు, కేకలు విన్నటువంటి పశులకాపరి గుంపుదగ్గరికి చేరుకున్నాడు. ఒక ఆవుపై దాడిచేసి వెనుక (తొంటి)బాగాన్ని కొరికింది. ఆవు అక్కడికక్కడె మృతిచెందింది, పశువుల కాపరి కూడ భయంతో వణుకుతూ చెట్లపొదల్లోదాక్కున్నట్లు ఫారెస్టు అదికారులకు తెలిపాడు . చెల్లాచెదురైన ఆవుల గుంపు ఇంటిదారిపట్టాయి. ఆవిషయాన్ని గూడెంలొ అందరికి చెప్పగ, దావనంలా వ్యాపించి, పస్రా, మేడారం రేంజిలకు చెందిన అటవీశాఖ అధికారులకు తెల్సింది.

### పెద్దవాగును సందర్సించిన ఫారెస్టు అధికారులు!!

బయ్యక్కపెట సమీపంలోని ముసలమ్మపెంట గొత్తెకోయ గూడెంను ఫారెస్టు అధికారుల బృందం సందర్సించారు. గొత్తెకోయ గిరిజనుల ద్వార విషయాన్ని తెల్సుకున్నారు. సమీపంలోగల పెద్దవాగును సందర్సించి వాగులొ పెద్దపులి తిరిగిన అడుగులను గుర్తించారు. పెద్దపులి సంచరించింది నిజమే అని నిర్ధారణకు వచ్చారు. వాగుపొడవున టీములుగ వేతికినట్లు తెలిపారు. మొత్తానికి పెద్దపులి తిరుగుతుంది. మేడారంవైపుకొ, భూపాలపెల్లి వైపుకొ పోతుందన్నారు అటవీశాఖ ఉన్నతాదికారులు అవాక్కాయరు. మూడునెలల కిందటె మంగపేట మండలం నుంచి కాటాపురం, పంబాపురం, నర్సాపురం అడవుల్లొ తిరిగింది. నాలుగురోజుల పాటుకంటిమీద కునుకు లేకపోయిందన్నారు బీటదికరి నుంచి, బేష్ క్యాంపు సిబ్బంది, సెక్షన్ అదికారులు, రేంజర్లు గుంపులు, గుంపులుగ వెతుకు తున్నామన్నారు .

### కనిపిస్తెచెప్పండి,,,,ఏం అనవద్దు!!

పెద్దపులికనిపిస్తె చెప్పండి దానిని ఏం అనవద్దని ఫారెస్టు ఉన్నాదికారులు అంటున్నారు. అడవిలొ ఎక్కడైన కనిపించినా ఆవులపై ఆహారంకోసం దాడిచేసినా పులిని ఏం చేయవద్దని సూచించారు. బయ్యక్కపేట, భూపాలపెల్లి వైపున, మేడారం ఏరియాకు ఏ వైపున పెద్దపులి తిరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా నీల్లరేవులు పశువు సంపద అడవిలొ మేతకు వచ్చే ప్రాంతాలలొ పెద్దపులి సంచారం ఉంటుంది అనితెలిపారు. బయ్యక్కపేట సమీపంలోని పెద్దవాగులొ వెల్లిన అడుగులను కొలిచి పరశీలన చేశారు. టీములుగ ఫారెస్టులొ తామంతా చూస్తున్నట్లు తెలిపారు. ఇంకా రెండు,మూడురోజులు పడుతుందన్నారు.

మృదిచెందిన పశువుకుపరిహారం,,,?

పెద్దపులి దాడిలొ మృతిచెందిన పశువుకు పరిహారం చెల్లించాలని గొత్తెకోయ గిరిజనులు అంటున్నారు. పెద్దపులి దాడిచేసి ఆవును చంపింది. పరిహారం ఇవ్వకపోతె బాగుండదని అంటున్నారు తప్పకుండా ఆవును నష్టపోయిన యజమానికి నష్టం చెల్లించాలని కోరారు. పెద్దపులి మళ్లీవచ్చె అవకాశం ఉందని మళ్లిదాడిచేస్తె మాత్రం పరిణామాలు ఉంటాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

### పెద్దపులికోసం,,,అడవుల్లొ ..!

పెద్దఫులికోసం మూడురేంజిల అధికారులు అడవుల్లొ తిష్టవేసినట్లు తెలిపారు. కాల్వపెల్లి, ఇటు మేడారం అడవులకు వచ్చే అవాశాలు ఉన్నాయని తెలిపారు వాగులు ప్రవహించే గ్రామాలకు వస్తుందని తెలిపారు. మేడారం ఏరియలొ పెద్దపులిని గుర్తించుటకు సి సి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎఫ్ ఎస్ ఓ లింగయ్య తెలిపారు. పెద్దపులి సంచారంపై,ప్రభాతవార్త, వివరణ అడిగింది. నిజమె మేము కూడ జాగ్రతమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం..



మొదటిపేజీ తరువాయి

సన్నబియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అక్రమాలకు. పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, ఎంపివో వీరస్వామి కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ నాయకులు కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, భూపెల్లి రాజు, రఘురాం, బాసాని రఘువీర్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, పసుల మొగిలి, కడారి విక్రమ్, కుంభం రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, చీర్ల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పండ్లు,భోజనం ప్యాకెట్ పంపిణీ

### బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత



**ఖమ్మం ఏప్రిల్ 13, ప్రభాత వార్త:**

భారత రాజ్యాంగం నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకను పుర స్కరించుకొని ఆది వారం ముందస్తుగా బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరు పేదలకు పండ్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ లో ఉన్న సి.ఎస్.ఐ చర్చ్ ఎదురుగా భిక్షాటన చేసే వృద్ధులకు,వికలాంగులకు పండ్లు,భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. నిరుపేదలకు ఒక పూట భోజనం పెట్టాలన్న సంకల్పంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక సేవ సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి నిరుపేదలకు తమ వంతు చేయూత అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్.ప్రవళిక, పంది వేణు,కె.సైదులు,సీతారాములు,గట్టికొండ చుక్కయ్య,పడిశాల వీరస్వామి,కె.కాశయ్య పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

**రఘునాథపాలెం ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పాపటపల్లి లబ్ధిదారుడు కి అక్కెనపల్లి రామ్మూర్తి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దీప్లా నాయక్ బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్ పూర్ణ రామ్మూర్తి నాయక్ తగరం రవీందర్ పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడితేనే మనకు రక్ష

### ఎమ్మెల్యే నాగరాజు.

హసన్ పర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగం పరిరక్షణ యాత్రలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని రాజ్యాంగాన్ని మనం రక్షి ంచుకుంటేనే రాజ్యాంగం మనల్ని రక్షి స్తుందని తెలిపాడు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ స్టేట్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ డివిజన్ కో ఆర్డినేటర్ తోట పవన్ పాల్గొన్న ఈ యాత్రలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, నినాదం గొప్ప నినాదామని అన్నారు. దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకువచ్చిన బాపు ను మర్చిపోతున్నారని, దేశంలో ప్రస్తుతం గాడ్సేల పాలన సాగుతోందని ఇది దేశానికి చాలా ప్రమాదామని తెలిపారు. బాపు గురించి, ఆయన ఔన్నత్యం గురించి భావితరాలకు తెలపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. అలాగే దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి మన డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఆయనను అన్ని దేశాలు ప్రపంచ మేధావిగా అభివర్ణిస్తుంటే బీజేపీ వాళ్ళు దాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. ఎందుకంటే వాళ్లకు కులం అడ్డువస్తుందని అందుకే వాళ్ళు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులు, రిజర్వేషన్లు కల్పించకపోతే దేశం ఏనాడో చీలిపోయేదని తెలిపారు. రాజ్యాంగం పైన దాడి జరుగుతోందని, రాజ్యాంగంలో మార్పులు చేయాలని, రాజ్యాంగాన్ని మొత్తమే మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది చాలా ప్రమాదమని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలసి



## దర్జాగా ఫుట్ పాత్ ల కబ్జా

### అడ్డూఅదుపు లేకుండా వ్యాపార నిర్వహణ

### ఫుట్ పాత్ లను ఆక్రమించి లక్షల సొమ్ము చేసుకుంటున్న వైనం

### పట్టించుకోని పోలీసులు

### పండ్ల వ్యాపారుల ఆగడాలు

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలోని ప్రధాన రోడ్డులో పండ్ల వ్యాపారం చేస్తూ లక్షలు గడిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు ఫుట్ పాత్ లు ఆక్రమణలు జోరందుకుంటున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. ఇరుకైన రోడ్డులో వ్యాపారాలు నిర్వహిస్తూ దుకాణాల ముందు ఫుట్ పాత్ లను సైతం ఆక్రమించారు. ఫుట్ ఫాత్ బిజినెస్ కారణంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. రోడ్డుకు ఇరువైపులా వినియోగదారులు తమ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను పార్కింగ్ చేస్తున్నారు. వాణిజ్య సముదాయాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురవ్వడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అంతరాయం వల్ల స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమోతుంది. ఫుట్ పాత్ ఆక్రమణల వల్ల పాదచారులు ఆందోళనలు అధికం కావడం పరిపాటిగా మారింది.. పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలు మాకు వర్తించవు పండ్ల వ్యాపారుల ఆగడాలు శృతిమించిపోతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న ఇవేవీ పట్టనట్లు వ్యాపారులు యథేచ్ఛగా నిబంధనలను అతిక్రమిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా పుట్ పాత్ లపై వ్యాపారం నిర్వహించడమే కాకుండా, వినియోగదారులను అడ్డగిస్తూ వికృత చేష్టలు చేస్తున్నారని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు పోలీసులు వ్యాపారులపై నిఘా ఉంచి సరైన మార్గంలో వ్యాపారం చేసుకునే విధంగా కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. పుట్ పాత్ ఆక్రమణలను తొలగింప చేసి వాహనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.



## గాంవ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమానికి విశేష స్పందన

పరకాల ఏప్రిల్ 13 (ప్రభాత వార్త)

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ అన్నారు. ఆదివారం పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో గాంవ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలు, పట్టణ పెద్దలతో రచ్చ బండ కార్యక్రమంలో జయంత్ లాల్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ చేపట్టిన గాంవ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో ఉన్న సమస్యలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందని తెలిపారు. వీధి లైట్లు, ఇంటింటికి ఇచ్చే గ్యాస్ కనెక్షన్స్, రోడ్ల నిర్మాణం, ఉచిత ఎరువుల వాడకం, ఫసల్ భీమా పథకం, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం ద్వారానే జరుగుతున్నాయని ఆయపేర్కొన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. భవిష్యత్ లో తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ 1వ వార్డు నాయకులు దుబాసి కృష్ణ ప్రసాద్ , బొచ్చు శ్రీనివాస్, బొచ్చు నరేందర్ , పాలకుర్తి ప్రతాప్ , జిల్లెల రాజ్ కుమార్ , పున్నం అశోక్ , రాపాక వంశీ , ఆకుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి!!

### బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్

పరకాల ఏప్రిల్ 13 (ప్రభాత వార్త)

కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరు సమానమేనని ది శా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భిన్నంగా భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అహింసా మార్గంను ఎంచుకుని పరిపాలన వ్యవస్థను మార్చడంతో పాటు సమానత్వం పై ప్రత్యేక శ్రద్ధ చూపించారన్నారు. అప్పుడే రాజ్యాంగాన్ని రచించారు. గ్రామాల్లో కుల మత అనే భేదాలు లేకుండా అందరూ సమానమే అనే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. భారతీయులకు ఆరాధుడు బి.ఆర్ అంబేద్కర్



అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఎన్నో దేశాల నుంచి తిరిగి రాబోయే కాలంలో కావాల్సిన అన్ని కులమతాలకు అతీతంగా సమానంగా రాజ్యాంగాన్ని మనకు రాసిచ్చిన గొప్ప నాయకుడని, అంబేద్కర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు.

## నేరాలు-దారుణాలు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

హసన్ పర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త.



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ రామారం ప్రాంతానికి చెందిన అటికం ఎర్రగట్టు ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న వర్ధన పేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదివారం మృతుడి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి పెల్లి చేశాడు.ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గడ్డం శివరాం ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడువు ముగుస్తుండగా యువత గుండెల్లో గుబులు!!

### ఈ నెల చివరి వరకు పొడిగించాలని నిరుద్యోగ యువత విజ్ఞప్తి

(పరకాల ప్రభాత వార్త)

నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ యువ కేంద్రం ద్వారా రుణం పొందాలనే ఆశతో మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారు. యువ త వారి ఆశలపై నీళ్ల చల్లేలా గత రెండు రోజులుగా మీసేవ సెంటర్లల్లో సర్వర్ మొరాయిస్తోంది. దీంతో గడువు సమీపిస్తుండటంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండు టెండలో గ్రామాల నుంచి వచ్చిన యువతీ, యువకులు సర్వర్ మొరాయి స్తుండడంతో దిక్కుతోచని స్థితిలో వెనుదిరుగుతున్నారు.ఇప్పటికే కుల, ఆదాయ ధృవపత్రాలు సకాలంలో అందక సతమతమవుతున్న నిరుద్యో గులకు, ఈ సర్వర్ సమస్య మరింత గుదిబండలా మారింది. కనీసం నెట్ వర్క్ సక్రమంగా ఉన్నా కొంతమంది అయిన దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని వారు వాపోతున్నారు. ఇక మిగిలింది కేవలం రెండు రోజులే. అందులో ఆదివారం సెలవు దినం కాగా, సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దీంతో మీసేవ కేంద్రాలకు భారీగా తరలివచ్చిన యువత సర్వర్ బిజీగా ఉండటంతో నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. ఇన్ని ఆశలతో లోన్ కోసం ఎదురుచూస్తున్నాం! సర్వర్ సరిగా లేకపోతే మేమెలా దరఖాస్తు చేసుకోవాలి? ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా దగ్గరపడుతోంది. మాకు వేరే దిక్కు లేదు. అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు. గడువు ముగియడానికి కేవలం కొద్ది గంటలే ఉండటంతో, అర్హులైన నిరుద్యోగ యువత రుణం కోసం దరఖాస్తు చేసుకోలేకపోతారేమోనని భయపడు తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే స్పందించి మీసేవ కేంద్రా ల్లోని సర్వర్ సమస్యను పరిష్కరించాలని, దరఖాస్తు గడువును కనీసం ఈ నెల చివరి వరకు పొడిగించాలని నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే, ఎన్నో ఆశలు పెట్టుకున్న తమ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని వారు ఆందోళన చెందుతున్నారు.

## మడతపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రేగొండ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

మండలంలోని మడతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199697 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివార ఘనంగా నిర్వహించుకున్నారు. అప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటన గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ప్రస్తుతం ఎవరెవరు ఏ ఏ రంగాలలో స్థిరపడ్డారు ఒకరికొకరు చెప్పుకున్నారు. ఇప్పటినుండి అందరం ఆపదలో సంపదలో కలిసిమెలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



కాటారం వార్త

## ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

**పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

*మల్హర్ రావు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహానికి ఆయన తనయుడు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంగా పేరు పొందిన మంథని నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప నేత శ్రీపాదరావు అని కొనియాడారు. ప్రజాసేవలో ప్రాణాలను సైతం అర్పించిన శ్రీపాదరావును ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని వారు అన్నారు. తండ్రి ఆశయ సాధన కోసం మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవే పరమావధిగా సేవలందిస్తున్నారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయితా రాజిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాలు రావు, జిల్లా యువ నాయకులు మండల రాహుల్, లకావత్ సవేందర్, తాడిచర్ల మాజీ ఎంపిటిసి తిర్రి సమ్మయ్య, తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య నాయకుల కుంట సదానందం, ఆకుల శ్రీనివాస్, ఆడవాల మహేష్ మరియు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాద వర్ధంతి వేడుకలు

**అజాత శత్రువుకు నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

*మహదేవపూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... మంథని ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన స్ఫూర్తి ప్రదాత శ్రీపాదరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి బాయ్ రామారావు, సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, వామనరావు, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎరవెల్లి విలాస్ రావు, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కా అశోక్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్ రావు, బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు ఆశ్రర్, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, నాయకులు రవిచందర్, కదార్ల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాభిమానాన్ని చురగొన్న గొప్ప నాయకుడు శ్రీపాద రావు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి**

**-మహాముత్తారంలో ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు**

*మహాముత్తారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



మహాముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి గారి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, దివంగత నేత, అజాతశత్రువు శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..ఏప్రిల్ 13, 1999 జరిగిన సంఘటన ఈరోజు వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. ఒక కుటుంబ సభ్యుని కోల్పోయిన విధంగా గుర్తు చేసుకుంటూ నేటి వరకు, మర్చిపోలేదు అంటే ఇది మాకు ఒక స్ఫూర్తి దయకమైన విషయం అని అన్నారు. శ్రీపాదరావు చేసిన సేవలు చిరస్మరణీయం అని రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ, మహిళా నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు పడకుండ చర్యలు

**-కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్**

**-డొంగిరి వాడలో బోర్ మోటర్‌కు మరమ్మతులు**

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగూడెం డొంగిరివాడలో బోరు మోటర్ చెడిపోయి డొంగిరి వాడలోని ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులు పడడంతో వారు స్థానిక మాజీ ఎంపిటిసీ తోట జనార్దన్‌కి తెలియజేశారు. వెంటనే వారు స్పందించి కొత్త బోర్ మోటార్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. కొత్త బోరు మోటర్ ఇప్పించిన తోట జనార్దన్‌కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంగిరి వాడలోని ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## విలాసాగర్‌లో ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, దివంగత నేత, అజాత శత్రువు దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..శ్రీపాదరావు ఈప్రాంత ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలను కొనియాడారు. పూసల శశికాంత్, కట్కూ మల్లయ్య, షేక్ అజీమ్, తిప్పిరి రవి, తిప్పిరి రమేష్, షేనం బాపు, మురుకుట్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

**ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి**

**ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక**

**బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ**

*మల్హర్ రావు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామం ఆదివాసీ గూడెంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 20ఏప్రిల్, 2025 న బద్దం ఎల్లారెడ్డి భవన్, గణేష్ నగర్, కరీంనగర్ లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూఅడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణు!!క మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యం ఎల్ ఏ ,కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారు.కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, ఎరుకల రాజన్న, కొయ్యూరు గ్రామ ఆదివాసీ ప్రజలు గడ్డం లక్ష్మణ్, గుంటి రమేష్, గుంటి బాపు, గొట్టం ఎల్లయ్య, గుంటి నాగరాజు, గొట్టం దేవేందర్, చేద మల్లేష్, గుంటి చిన్న లచ్చయ్య, బీస్లా అశోక్, తోట రామకృష్ణ, ఆర్వెంది శశి, రాంగోతు శిలా నాయక్, చేద ధర్మక్క, గొట్టం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం

**పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుంది**

**రాహుల్ ని ప్రధాని చేయడమే మన లక్ష్యం**

**ఎమ్మెల్యే నాయిని**

*ఏప్రిల్ 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నాము అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయం రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు.రాజ్యాంగాన్ని పరిరక్షి ంచేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలి.రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవాలి, రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్, జై బాపు, జై సమ్మిదాన్ కార్యక్రమం అని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ 30 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బాలసముద్రం రిలయన్స్ మార్ట్ వద్ద నుండి జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ పాద యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు, ప్రజలతో కలిసి రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్ర ను ప్రజలకు వివరించి చెప్పడం జరిగింది.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష ్యంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. పార్లమెంట్ సాక్షి గా బీజేపీ రాజ్యాంగాన్ని అణగదొక్కాలని చూస్తుందని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలన్నారు. కులాలు, మతల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ బిజెపి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. మోడీ మూర్ఖత్వపు పాలనను ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గుజరాత్ లో ఉన్న 60 శాతం మందికి బిజెపిని ఓడించాలనె ఉద్దేశంతోనే ఉందని తెలియజేశారు. దేశ ప్రజలకు ప్రేమ పంచాలనే సదుద్దేశంతో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని వెల్లడించారు. ఈ పోరాటం మనకోసమే కాదు మన భవిష్యత్తు తరాల కోసమని స్పష్టం చేసారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ సైనికులుగా పనిచేసే మనం రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్ కార్యక్రమం గ్రామంలోని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ కార్పొరేటర్ కేశిరెడ్డి మాధవి రెడ్డి, సీనియర్ నాయకులు కోన శ్రీకర్, బొంత సారంగం, కాంటె స్టేడ్ కార్పొరేటర్ బొంత సుజాత, వల్లపు రాజు, నరసింగ రావు, సుధాకర్, లడ్డు రమేష్, పెద్ద రాజు. చిన్న రాజు, వల్లపు రజిత, వల్లపు భరత్, మార్క శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, తౌటి రెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.




## 50 ఏళ్ల అపూర్వ కలయి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*ఏప్రిల్ 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

దాదాపు 50 సంవత్సరాల క్రితం1974 ,75 సంవత్సరంలో హనుమకొండ లోని ఎల్ బి హెచ్ ఎస్ పాఠశాలలో చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులు రిటైర్డ్ ఎస్పై జి. నర్సయ్య ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాల ఆవరణలో కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. కార్యక్రమానికి వారికి విద్యను అందించిన ఉపాధ్యాయులైన పాండురంగా చారి, ఐలయ్యలను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించడం జరిగింది. పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులైన జగన్, వెంకటేశం లను సత్కరించినారు. ఎల్ బి హెచ్ ఎస్ పాఠశాల లో ప్రస్తుతం విద్యార్థులు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని వాటర్ సంపును నిర్మించేటందుకు వారు ఆర్థికంగా సహకరించి సంపు నిర్మాణాన్ని ప్రారంభించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి ఇక్కడ చదువుకొని ప్రస్తుతం దూరప్రాంతా లైన నెల్లూరు, కాకినాడ, హైదరాబాద్, మంచిర్యాల, కరీంనగర్, ఏటూరు నాగారం, ములుగు ప్రాంతాలలో ఉంటున్న పూర్వ విద్యార్థులు హాజరైనారు. కార్యక్రమంలో పరిటాల సుబ్బారావు, సత్య సుబ్రహ్మణ్యం, రమేష్, 40 మందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## మేదరి కులస్తుల కోసం 250 గజాల స్థలం కేటాయిస్తాం

**మేదరి కుల మెగా వివాహ పరిచయ వేదికలో హామీ ఇచ్చిన నాయిని**

*ఏప్రిల్ 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

మేదరి (మహేంద్ర) ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ అర్బన్ అధ్వర్యంలో హన్మకొండ రెడ్డి కాలనీలోని శారద ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మేదరి కుల మెగా వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హరజైనారు. ఈ సందర్భంగా మేదరి (మహేంద్ర) ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ అర్బన్ అధ్వర్యంలో నాయిని రాజేందర్ రెడ్డి పుష్ప గుచ్చిం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ ఆధ్వర్యంలో 50 వేల మదికి పెండ్లిలు చేయడం అభినందనీయం. తెలంగాణా ఆంధ్రప్రదేశ్ లతో పాటు పరిసర రాష్ట్రాల వారు మేదరి కులస్థుల పరిచయ వేదిక ద్వారా వారికి వివాహాలు జరిపించడం చాల అననదకరమని అన్నారు. మీ అందరి కృషి వల్లనే నేను ఈ రోజు శాసన సభ్యుణ్ణి అయ్యాను. అందరి లాగే మీరు కూడా సమావేశాలు, మీటింగ్ లు పెట్టుకోవ దానికోసం త్వరలోనే మేదరి కులస్తుల కోసం 250 గజాలు స్థలం కేటాయిస్తామని అన్నారు. మీకు ఎటువంటి సహాయం అవసరమున్న నిర్మోహమాటంగా అడగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మేదరి కులస్థుల జిల్లా జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి ప్రసాద్, దీకొండ సరిత, దండుగుడుము ఉపేందర్,. చందా రాజేందర్, దీకొండ సరజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి.**

*శాయంపేట, ఏప్రిల్ 13,(ప్రభాతవార్త)*

రాజ్యాంగంపై కేంద్ర ప్రభుత్వం కుట్రలపై అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.ఈ మేరకు ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆదేశాల మేరకు మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగం పరిరక్షణ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నం చేస్తూ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ప్రజల హక్కులను కాలరాస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కు కట్టుబడి ఉందని బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పి కొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు తమ పోరాటంలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. గాంధీ,అంబేద్కర్లు నింపిన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,వైనాల కుమారస్వామి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, మారేపల్లి రవీందర్, చిందం రవి,నిమ్మల రమేష్, నాగేశ్వర రావు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






## వనజీవి రామయ్య పార్థివ దేహం వద్ద మొక్క నాటిన ప్రకృతి ప్రేమికులు

*ఏప్రిల్ 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

కోటికి పైగా మొక్కలు నాటిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మనజీవి రామయ్య శనివారం ఉదయం నిద్రలో ఉండగానే గుండెపోటుతో మరణించారు. ఈ



విషయం తెలుసుకున్న పర్యావరణ పరిరక్షకుడు దేశం కోసం ప్రకాష్ ఖమ్మం వెళ్లి రామయ్య అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ యాత్రలో రాష్ట్రానికి చెందిన పలువురు పర్యావరణ ప్రేమికులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు రామయ్య అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ వెళ్లడం జరిగింది. పార్థివ దేహం పూడ్చిన తర్వాత అక్కడ సపోటా మొక్కను నాటి రామయ్యకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో దేశం కోసం ప్రకాష్, వరంగల్ గ్రీన్ జనార్ధన్, నిజాంబాద్ ప్రకృతి ప్రకాష్, సిరిసిల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

*హసన్ పర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ పలివేల్పుల గ్రామానికి చెందిన గదారబోయిన రాజు (రైతు రాజు) తల్లిదండ్రులు గదారబోయిన చిత్తయ్య ఈరమ్మ గార్ల జ్ఞాపకార్థం పల్లివేల్పుల క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలకు దాహార్తి తీర్చడానికి కాంగ్రెస్ కార్యకర్తలు, చలివేంద్రాలను ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్, జిల్లా నాయకులు దేవరకొండ అనిల్, గడ్డం శివరాం ప్రసాద్, అనిల్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు

**అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**అగ్ని నివారణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి**

**ములుగు జిల్లా ఫైర్ ఆఫీసర్ కె.కుమారస్వామి**



**ములుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్ని మాపక వారోత్సవాలు జరుపుకుంటామని ములుగు జిల్లా ఫైర్ ఆఫీసర్ కె. కుమారస్వామి అన్నారు. ములుగు జిల్లా ఫైర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్ యార్డులో ఒక నౌకకు అగ్నిప్రమాదం సంభవించి విధినిర్వహణలో దాదాపు 65 మంది అగ్నిమాపక దళ సిబ్బంది అసువులు బాసారని వారి స్మరకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు జరుపుకుంటామని ఆయన అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి నివాళులర్పించడం వారి ఆత్మ శాంతికి ప్రార్థించడము అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడము ఈ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. చిన్న నిప్పురవ్వే కదా అని నిరక్ష ్యం చేస్తే అది ఘోర ప్రమాదానికి దారితీస్తుందని ఫలితంగా ప్రాణ నష్టం ఆస్తి నష్టం కలిగించవచ్చని దేశ సంపద ధ్వంసం కావచ్చు కాబట్టి అగ్ని విషయంలో ఏ మాత్రం అజాగ్రత్త పనికి రాదని ఆయన పేర్కొన్నారు. అగ్నిప్రమాద సమయంలోనే కాకుండా వరదలు రోడ్డు ప్రమాదాలు రైలు ప్రమాదాలు భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాలలో కూడా ప్రజలకు సేవ చేయుటకు అగ్నిమాపక దళ సిబ్బంది ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలలో ప్రాణనష్టం జరగకుండా కాపాడుట మా ప్రధాన కర్తవ్యం అయినాయి ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గావరపడకుండా మనోధైర్యం కోల్పోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని వెంటనే దగ్గరలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఫైర్ ఆఫీసర్ చేతులమీదుగా అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ కుమారస్వామి తో పాటు లీడింగ్ ఫైర్ మాన్ మహేశ్వర్, డ్రైవర్ కుమార్, ఫైర్ మాన్లు మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలి

**దాసు సురేశ్**

**ఫార్ములా 21 తో జిల్లా, పట్టణ ,మండల కమిటీల నిర్మాణం**

**అన్ని స్థాయిలలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు**

**ములుగు జిల్లా కన్వీనర్ గా వడ్డేపల్లి నగేష్ నియామకం**

**త్వరలోనే పూర్తి స్థాయి కమిటీల నియామకం,**

**బీసీల బహిరంగ సభ .. బీసీ రాజ్యాధికార సమితి**



**ములుగు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కులగణనతో తెలంగాణాలో సామాజిక విప్లవం మొదలయ్యిందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు. బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి ముంజాల రాజేందర్ గౌడ్ నేతృత్వంలో ఆదివారం హరిత కాకతీయ వద్ద నిర్వహించిన ములుగు ముఖ్య నాయకుల సమావేశానికి దాసు సురేశ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు..రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను, క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు.. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ..ఫార్ములా 21..ను అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో, నియోజక వర్గాలలో, మండలాలలో ప్రతీ యూనిట్ లో 21 మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.. తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసి సంభందిత కమిటీలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ ప్రక్రియకు కొనసాగ్నిపుగా నూతన జిల్లాల పర్యటనను ఈ రోజు నుండి ములుగు జిల్లా నుండి ప్రారంభిస్తున్నట్లు దాసు సురేష్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కన్వీనర్ గా వడ్డేపల్లి నగేష్ ను నియమించటము జరిగింది. తథనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపు దిశగా తమ భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజగోపాల్, పెద్ద కాసు కుమారస్వామి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ ,ఉత్తర తెలంగాణ ఇన్చార్జి బుర్ర కుమార్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుపు గంటి శ్రీధర్, హన్మకొండ మండల ఇన్చార్జి గోవిందుల జనార్ధన్,వంగ రవి, రామగిరి యాదగిరీ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కాటాపురంలో వడగండ్లవాన

**చేతికొచ్చిన వరి పంటకు ముప్పు**

**లబో దిబో మంటున రైతులు**

**ఇండ్లచుట్టు చేరిన వర్షం నీళ్లు**

**రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి**

**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 13)** ఉన్నట్టుండి రెండురోజులుగ గాలిదుమారంతో వర్షాలు కురుస్తున్నాయి. తాడ్వాయిమండలంలో ఆదివారం సాయంత్రం 2,30 నుంచి 3 గంటలదాక రాళ్లవర్షం కురిసింది. గాలి దుమారం లేకుండానే కాటాపురంలో వర్షం ప్రారంబం అయింది పది నిమిషాలకు రాళ్లతొకూడిన వర్షం మొదలైంది 20 నిమిషాల దాకపెద్ద పెద్ద రాళ్లు పడ్డాయి. కుండపోతగా అర్ధగంటపాటు కురిసిన వర్షానికి లోతట్టు గ్రామాలలో వర్షపునీరంతా చేరిమడుగు వలెనేమారింది ఇండ్లచుట్టుచేరడంతో ప్రజలందరు భయంతో వనికిపోయారు. రాళ్లవర్షం కురవడం గడసిన 20 ఏండ్ల కిందట పడిందని కాటాపురం ,బెస్తగుంపు, ఐలాపురం, ఎస్సీకాలనీ, బోల్లగూడెం, నర్సాపురం, దానిపరిది గ్రామాలలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లచుట్టుచేరిన వరదనీటిని డ్రైనేజిలోకి పంపాలంటె ఇబ్బందులు ఏర్పడ్డాయి. కాటాపురంలో చాలావార్డుల్లో డ్రైనేజి లేనందున కుండపోతగా కురిసిన వార్షానికి నీళ్లన్ని వాకిళ్లు, ఇండ్లచుట్టు చేరాయి. లోతట్టు ఉన్నటు



వంటి గుడిసెలు కూలిపోయె విదంగా తడిసి ముద్దయి నాయని లబో,దిబోమన్నారు ఏమిచేయలో తోచక వర్షంతగ్గేదాక ఆందోళన చేందారు. ఇదిలా ఉండగా కాటాపురం తొపాటు పలు గ్రామాలలో చేతికొచ్చిన రభిపంట ఈవర్షానికి నేల పాల యిందని రైతులు గుండెభాదు కుంటున్నారు ,వర్షం చూస్తె రెండురోజుల దాక కుర్సె విదంగా ఉందంటున్నారు. ఇండ్లముందట రాళ్లు పడుతుండగా కొందరు ఇండ్లనుంచి భయటకొచ్చి రాళ్లను ఏరుకొని తిన్నారు. ఆకస్మాత్తుగా కురిసిన తుపానుతొ ప్రజలు భయందోళనకు గుఀయ్యారు. ఏమేరకు వరిపంట నష్టపోయిందొ, గ్రామాలలో గుడిసెలు కూలిపోయి నయె, అధికారులు గ్రామాలను సందర్సిస్తె తెలుస్తుంది. కాటా పురం, జెగ్గారం, నర్సాపురం, దామెరవాయి, గంగారం, బీరెల్లి గ్రామాలలో సన్నదాన్యం సాగుచేసి కోసింద్రు వర్షంనీళ్లలొ తడిసి ముద్దయి నాయినాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**చండూరు,13ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రజల్లోంచి పుట్టిన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు అన్నారు.ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ టానికి, పార్ల మెంట్ ఎన్నికల్లో భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరడానికి ఇన్చార్జ్‌గా ఉంటూ ఎంతో బాధ్యతగా ప్రజల్లోకి వెళ్లి పార్టీ గెలుపుకు కృషి చేశారన్నారు. అధిష్టానాన్ని కోరారు.జానారెడ్డి ధ్రుతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# ములుగు వార్త

## శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి..

*ములుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :*



ఆదివారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో ఎడ్ల సంపత్ మరియు బాణాల సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ మున్నూరుకాపు సహకార పరపతి సంఘం ములుగు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జరగగా అట్టి ఎన్నికల్లో శ్రీ బాలాజీ మున్నూరుకాపు పరపతి సహకార సంఘం ములుగు జిల్లా అధ్యక్షులుగా మూడవసారి చింతనిప్పుల బిక్షపతి గారు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. అనంతరం ఎన్నికల నిర్వహణ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికే రెండు సార్లు శ్రీ బాలాజీ మున్నూరుకాపు సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షులుగా చింతనిప్పుల బిక్షపతి ఎన్నికై మున్నూరుకాపు పరపతి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపారని, నూతన ఒరవడితో మున్నూరుకాపు సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర చాలా చక్కగా పోషించారు. అందుకే మరొకసారి అంటే మూడవ సారి కూడా చింతనిప్పుల బిక్షపతి గారిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.నూతన కార్యవర్గంఅధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి ప్రధాన కార్యదర్శి పొడాల ఓంప్రకాష్ ఉపాధ్యక్షులు తోట తిరుపతి కోశాధికారి సముద్రాల రఘు సంయుక్త కార్యదర్శి ఎ.సురేష్కార్యవర్గ సభ్యులు1. గండే మధు2. జి. రాజు3. జి. బిక్షపతి4. ఎస్. కుమార్ 5. జి. విజేందర్ సహాయ కార్యనిర్వహణ కార్యదర్శి చక్రపు రాజు నూతన కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మంగపేట ఏప్రిల్13, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని రాజుపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో 20092010 సంవత్సరంలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజులను, జ్ఞాపకాలను నెమంఀవేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గుర య్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈ రోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన గురువులను ఘనంగా శాలువాలు పూలమాలలతో సన్మానించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు మేనక, సురేందర్, రవీందర్, జ్యోతి, శ్రీనివాస్,పుష్ప నీల మరియు పూర్వ విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ములుగు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :*



జెడ్పిహెచ్ఎస్ మల్లంపల్లిలో 1997 98 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈరోజు పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల పూర్వ హెడ్మాస్టర్ శ్రీ గోపాల్ రెడ్డి శ్రీమతి ఉషారాణి మేడం శ్రీమతి విజయమ్మ మాజీ డిసిఈబి సెక్రటరీ మేడం ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ శ్రీ మంద కుమార్ స్వామి మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ చిట్టి రెడ్డి మల్లారెడ్డి గారు హాజరై నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.

## పసర సెయింట్ థామస్ చర్చి లో సీసీ కెమెరాలు ప్రారంభం.

ప్రారంభించిన ఎస్ ఐ అచ్చు. కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర సెయింట్ థామస్ చర్చిలో వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం పసర ఎస్సై అచ్చు కమలాకర్ ప్రారంభించారు.పై అధికారుల ఆదేశానుసారం , పసర ఎస్సై కమలాకర్ సూచన మేరకు, పసర సెయింట్ థామస్ చర్చి లో స్టీఫెన్ రెడ్డి, ఫాదర్ శ్రవణ్, ఈదర్ల రాజకుమార్, యార్లగడ్డ నాగేశ్వర్ రావు, మరికొందరు కలిసి చర్చి లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ ప్రారంభించి. ఎస్సై మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో చర్చిలో సొంత వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. సీసీ కెమెరాలు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, మీ పరిసర ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు చేసుకోవడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు ఇవి చాలా ఉపయోగకరమని, చర్చి లో, కెమెరా ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అని, మండలంలోని, అన్ని గ్రామాల్లో, ప్రధాన కూడళ్లలో, మరియు గ్రామాల్లోని ప్రతి షాపుల ముందు , సీసీ కెమెరాలు పెట్టుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని, కమలాకర్ తెలిపారు, ఈ సీసీ కెమెరాల ఏర్పాటులో , మండలంలోని ప్రజలు, వ్యాపారస్తులు, యువత, సహకరించాలని తెలిపారు.

## గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

గుడుంబా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు.ఎస్సై తాజుద్దీన్.




**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 14, ప్రభాత వార్త :** గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలిని ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బేస్తగూడెంలో ఆదివారం తాండ్ర రాము అనే వ్యక్తి వద్ద 10 లీటర్ల గుడుంభా స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసిన ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దిన్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు గుడుంబా మహమ్మరికి బానిసై కుటుంబంలో తగాదాలు పెట్టుకోవద్దని గుడుంబా మహమ్మారిని గ్రామాల నుండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా విక్రయాలు జరిపిన గుడుంబా బట్టీలు ఏర్పాటుచేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో గుడుంబా నియంత్రించడం కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఎవరైనా గుడుంబా విక్రయాలు జరుపుతున్న గుడుంబా బట్టీలు పెట్టిన పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్. సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహ

*నాంపల్లి,13ఏప్రిల్,ప్రభాతవార్త:*

నాంపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణశెట్టిశ్రీనివాస్,ఎన్నికల అధికారి నల్లగొండ శ్రీనివాస్, పర్యవేక్షకులు కిరణ్ ,సోమ చంద్రశేఖర్ల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో దాచేపల్లి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దాచేపల్లి నరసింహ మాట్లాడుతూ సంఘం పటిష్టతకోసం పాటుపడతానని, పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం తరుపున అందే అన్ని పథకాలను వర్తింపజేస్తా మన్నారు.ఈ సందర్భంగా ఆయనను జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గౌరు కేశవులు,గౌరు కిరణ్ కుమార్,ఎల్లా వెంకటేశ్వర్లు,సోమ శ్రవణ్‌కుమార్, బండారు లక్ష్మయ్య, వీరమల్ల నరసింహ,వీరమల్ల యాదయ్య, ఆలంపల్లి మురళి, గౌరు లలితయ్య,మంచుకొండ సత్తయ్య,మంచుకొండ శ్రీనివాసులు, వీరమల్ల శ్రీనివాస్, కామిశెట్టి నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

## బీభత్సం సృష్టించిన వడగండ్ల వాన

కోతకొచ్చిన వరి పంట నేలపాలు

రైతన్నకు అపార నష్టం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మండలంలో ఆదివారం కురిసిన వడగండ్ల వాన భీభత్సం సృష్టించింది. భారీ వర్షానికి తోడు రాళ్ల వర్షం కురవడంతో ఏటూరునాగారం మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట భారీ నష్టాన్ని మిగిల్చింది. ఆదివారం రోజున మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒక్కసారిగా వడగండ్ల వాన విలయాన్ని సృష్టించింది. రాళ్ల వర్షం పెద్ద ఎత్తున రావడంతో కోత కొచ్చిన పంట మొత్తం నేల పాలయ్యింది. ఆరుగాలం శ్రమించి, పంట చేతి కొచ్చే సమయంలో రాళ్ల వర్షం వరి పంటను కబలించడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంతో పాటుగా ఆకులవారి ఘనపురం, రామన్నగూడెం, రాంనగర్, శివాపూర్, షాపల్లి, చిన్న బోయిన పల్లి, పప్కా పూర్, లంబాడీతండా, గోగు బెల్లితో పాటుగా పరిసర ప్రాంతాల్లో రాళ్ల వర్షం కురిసింది. దాంతో పెద్ద ఎత్తున వరి పంట నేల పాలయ్యింది. రాళ్ళ వర్షంతో తీవ్రంగా నష్టపోవడంతో రైతన్నలు శోక సంద్రంలో మునిగారు. ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీళ్ల పర్యంతమయ్యారు.



## భక్త జన సందోహం బీరమయ్య జాతర...

లొట్టపెట్ట గండిలో కిక్కిరిసిన భక్తజనం..

పలు రాష్ట్రాల నుండి తరలి వచ్చిన భక్తులు...



**ప్రభాత వార్త వాజేడు** తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలం లొట్టపిట్ట గండి గుట్టలపై వెలసి ఉన్న బీరమయ్య జాతర అత్యంత కోలాహాలంగా జరుగుతుంది. ఇటు తెలంగాణ అటు చతిస్గడ్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర ఆంధ్ర రాష్ట్రాల నుండి భక్తజనం అధిక సంఖ్యలో హాజరు కావడంతో లొట్టపిట్ట గండి భక్తులతో కిక్కిరిసిపోయి జనసంద్రంగా మారింది. ప్రతి ఏట శ్రీరామనవమి జరిగిన మొదటి వారంలో ఈ బీరమయ్య జాతరను గిరిజన సాంప్రదాయ బద్ధంగా వాజేడు మండలం టేకులగూడెం గిరిజనులు నిర్వహిస్తారు. ఈ బీరమయ్య జాతరకు పలు రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు హాజరై తమ మొక్కులను తీర్చుకుంటారు ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహించారు జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాటు చేశారు. నిన్న ఉదయం ప్రారంభమైన ఈ జాతర రేపటితో ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు విజేతరకు హాజరైన భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి ఇక్కడే భోజనాలు తయారుచేసుకొని ఇలా పాపాలతో కుటుంబ సమేతంగా ఈ ప్రాంగణంలో గడిపి సాయంత్రం సమయానికి ఇంటికి చేరుకుంటారు. బీరమయ్య అంటే భీష్మ శంకరుడు ఈ జాతరను గత 40 సంవత్సరాలుగా ఇక్కడ గిరిజనులు నిర్వహిస్తూ ఉన్నారు.



# ఏటూరునాగారం వార్త

## పురవీధుల్లో అయ్యప్ప విగ్రహ ఊరేగింపు

కోలాటాల నడుమ వైభవంగా జరిగిన రథయాత్ర





**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మండల కేంద్రంలోని ్వ జంక్షన్ నందు అత్యంత వైభవంగా నిర్మించిన అయ్యప్ప ఆలయ ప్రతిష్ట లో భాగంగా ఆదివారం అయ్యప్ప విగ్రహంతో పాటు వినాయక ,శివ ,నాగేంద్ర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ,మాలికాపుర రత్తమ్మ విగ్రహాలను పురవీధుల్లో వైభవంగాఊరేగింపు నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు మహిళలు చిన్నారుల కోలాటాలు ఎంతో ఆకట్టుకున్నాయి ఈ నెల 16వ తేదీ బుధవారం ఉదయం 11.8 నిమిషాలకు అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరగనున్న తరుణంలో మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది.



## గోవిందరావుపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

.. మండల అధ్యక్షునిగా బత్తిని వెంకటేశ్వర్లు



గోవిందరావుపేట ప్రభాతవార్త. గోవిందరావుపేట మండల జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్నవరం లో జర్నలిస్టులు సమావేశమై కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ యోగి, మండల అధ్యక్షుడిగా బత్తిని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా పగడాల వాసిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సామ బుచ్చిరెడ్డి, కోశాధికారితుక్కాని ఎల్లారెడ్డి, గౌరవ సలహాదారులు యుగంధర్, సునీల్, వినయ్, కమిటీ సభ్యులుగా సతీష్, రవి, వెంకట్, అనిల్ లను, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు.

# నేడు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరణ

**-ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులకు దరఖాస్తు ముట్టినట్లు రశీదులు ఇవ్వాలి..**

**- ప్రతి దరఖాస్తు ఆన్లైన్ చేయడంతో పాటు జాగ్రత్తగా భద్రపరచాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



నిరుద్యోగుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరణకు నేడు చివరి తేదీ కావడంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉన్నందున ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. నేడు14వ తేదీ సెలవు అయినప్పటికీ రాజీవ్ యువ వికాసం పథకానికి చివరి తేదీ కావడంతో దరఖాస్తులు చేయడానికి పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉన్నందున దరఖాస్తులు కొరత రాకుండా తగినన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖాస్తు దారులకు దరఖాస్తు ముట్టినట్లు రశీదులు ఇవ్వాలని, వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్ చేయడంతో పాటు జాగ్రత్తగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**హెల్త్ సబ్ సెంటర్‌ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి**

*నెక్కొండ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ సబ్ సెంటర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు హెల్త్ సబ్‌సెంటర్‌ని సద్వినియోగం చేసుకొని





ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీలాంటి పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, డిప్యూటి డీఎంహెచ్‌వో ఓ.ప్రకాష్, అలంకానిపేట పిహెచ్‌సి డా.అనిల్,ద డా.అక్షిత, మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, చల్ల పాపిరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, కొత్తపెల్లి రత్నం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సముద్రాల కనకయ్య, బానోతు శ్రీధర్, రామారపు రాము, తోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్రె సూరయ్య, నారాయణ, వెంకటయ్య, నాగిరెడ్డి తిరుమల్, మాజీ సర్పంచ్ షకీర్‌మియా, జున్ను వెంకన్న, శివశంకర్, కుమారస్వామి, చంద్రవాసు, రమేష్, రాము, వెంకన్న, ఊడుగుల అశోక్, వ్యాసం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా పూర్తికాని పంచాయతీ భవనం

*నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

మండలంలోని బాంజిపేట గ్రామంలో పంచాయతీ భవనం అసంపూర్తిగా ఉండటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. 2014 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం అధికారంలోకి వచ్చిన తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం ఉపాధిహామి పథకం ద్వారా గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరి చేసింది. ఉపాధిహామి పనుల క్రింద 60 శాతం, అభివృద్ధి పనుల నుంచి 40 శాతం నిధులతో మొత్తం 13లక్షలు భవన నిర్మాణానికి మంజూరి చేశారు. పిల్లర్లు వేసి స్లాబ్ పూర్తి చేసి వదిలేశారు. పది సంవత్సరాల నుంచి పిల్లర్లతో పంచాయతీ భవనం దర్శనమిస్తుంది. గ్రామంలో 1500ల జనాభ ఉన్నది. పంచాయతీ కార్యకలాపాలు పాత భవనంలో నిర్వహిస్తున్నారు. ఒకటే గది ఉండటం వల్ల గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులతో పాటు సిబ్బందికి విధులు నిర్వర్తించాలంటే ఇబ్బందిగా ఉంది. పరిపాలన సౌలభ్యం కోసం నిధులు మంజూరి చేసి స్లాబ్ వేసి విడిచిపెట్టడం వలన గ్రామస్తులు



ఇబ్బందులు పడుతున్నారు. రెండో సారి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటికి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోవడం వల్ల భవనం పూర్తికాక అసంపూర్తిగానే మిగిలిపోయింది. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎన్ని సార్లు కలిసినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**-ఎమ్మెల్యే దొంతి చొరవ చూపాలి: ఐరెడ్డి జితేందర్‌రెడ్డి....**

పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గ్రామపంచాయతీ భవనం పూర్తికాక అసంపూర్తిగానే మిగిలిపోయిందని గ్రామపంచాయతీని పూర్తి చేసేందుకు ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషిచేయాలని గ్రామానికి చెందిన ఐరెడ్డి జితేందర్‌రెడ్డి కోరారు. పరిపాలన సౌలభ్యం కోసం 2017లో గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం 13లక్షలు మంజూరి చేశారని కాంట్రాక్టర్ పిల్లర్లు వేసి స్లాబ్ పూర్తి చేశాడని నిధులు సరిపోక పోవడం వల్ల చేతులెత్తేశాడన్నారు. పలుమార్లు అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయినప్పటికి పట్టించుకోలేదని ఇప్పటికైనా పనులు పూర్తిచేసి గ్రామానికి సౌకర్యం కల్పించాలని కోరారు.



# వేసవిలో అధిక లోడ్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు**

**-ధన్వాడలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన మంత్రి**

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



వేసవిలో అధిక లోడ్‌ను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలం మంత్రి శ్రీధర్‌బాబు స్వగ్రామమైె ధన్వాడ సబ్‌స్టేషన్‌లో అదనపు 5ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సుమారు కోటి రూపాయలతో అంచన వేసి పనులు పూర్తి కాగా మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్ఈ మల్చుర్‌లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో భూపాలపల్లి డిఈ పాపిరెడ్డి, ప్రొటెక్షన్ ఏడిఈ ప్రశాంత్, కాటారం ఏడిఈ నాగరాజు, కాటారం ఏఈ ఉపేందర్, లైన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కాంత్, ధన్వాడ మాజీ సర్పంచ్‌లు కారెంగల తిరుపతి గౌడ్, జంగిలి నరేష్, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిద్దార్థలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2003-2004 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకోని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే నాటి గురువులను వేదికపై పిలిచి ఘనంగా సన్మానించి, వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గురుకుల కరస్పాడెంట్ కంది గోపాల్ రెడ్డితో పాటు నాటి నేటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాటల పోటీల్లో మహానంది అవార్డు పొందిన రిపోర్టర్

*నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



సంగీత పాటల పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటిన నర్సంపేట ఏఎన్ఎన్ ఛానల్ రిపోర్టర్ శోభన్‌బాబు మహానంది అవార్డు పొందారు. గత పది సంవత్సరాల నుంచి పాటల పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ శోభన్‌బాబు తన ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల ఏఎన్ఎస్ 24టీవీ ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబర్చినందున విశాఖపట్టణంలో అవార్డు అందుకున్నారు. సినీ రచయిత దర్శకులు ఛానల్ సీఈఓ టీవీ అశోక్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ అనుమండ్ల నాగరాజు, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు శోభన్‌బాబు తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ ముందం

## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో, విద్యారంగ పరిరక్షణలో టీఎస్ యుటిఎఫ్ ఎల్లవేళల అగ్రగామిగా ఉంటుందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బద్దం వెంకట్రెడ్డి అన్నారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ హంటర్ రోడ్ లోని టీఎస్ యుటిఎఫ్ భవన్లో టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అనేక ఐక్య ఉద్యమాలు నిర్మించిందని ,సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల పక్షంగానే టీఎస్ యుటిఎఫ్ ఉందని అన్నారు. పిఆర్సి సమస్య పరిష్కారంలో, బదిలీలు, పదోన్నతుల సాధనలో, కేజీబీవీ మోడల్ స్కూల్ ,గురుకుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు నిర్మించి వాటిని సాధించారని అన్నారు. రాబోయే కాలంలో విద్యా రంగంలో జరిగే మార్పులను టీఎస్ యుటిఎఫ్ నిశితంగా గమనిస్తుందని విద్య అందరికీ అందుబాటులో విధంగా ఉండే విధంగా ప్రభుత్వ విద్యా విధానం ఉండాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్ అన్నారు. రాబోయే కాలంలో పిఆర్సి సాధనకు, డిఎల సాధనకు , పెండింగ్ బిల్లుల పరిష్కారానికి కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ సాధించడంలోనూ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 వేతనాల సాధనకు, గురుకుల పాఠశాలల పని వేళలు మార్చుటకు అనేక ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, తాటికాయల కుమార్, సి సుజన్ ప్రసాదరావు , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శులు సిహెచ్ లింగారావు ,గుండు కర్ణాకర్ , కే మోజెస్, సి ఎస్ ఆర్ మల్లిక్. , కే సదానందం జి భాస్కరరావు , తిరుపతి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త



# కేంద్రం కాల్పులు విరమించి మావోయిస్టులతో చర్చలు జరుపాలి

**బిజెపి దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమించండి**

**21 ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మోడీ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా నిరసనలు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

కేంద్రం కాల్పులు విరమించి మావోయిస్టులతో చర్చలు జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్ర సమితి సభ్యుల సమావేశం వరంగల్ శివనగర్ లోని సిపిఐ వరంగల్ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఎన్ కౌంటర్ సరికాదని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టు బడీ దారి వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు మేలు జరిగిందే తప్ప పేదలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కార్పొరేట్ వర్గాలకు వేలకోట్ల రాయితీ ఇస్తూ పేదలపై పెను భారాలు మోపారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తూ ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే విపక్షాలపై ఈడి, సీబీఐ, ఈసీలను ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ పేదలపై పెను భారాలు మోపారని అన్నారు. ఇటీవలే వంట గ్యాస్ ధరలను అమాంతం పెంచి పేద ప్రజలపై భారాలు మోపారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటినా వాటిని నియంత్రించడంలో విఫలం అయ్యారని అన్నారు. మోడీ ప్రభుత్వం దుష్పరిపాలనకు వ్యతిరేకంగా కలిసి వచ్చే లౌకిక శక్తులతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 21న మోడీ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి,భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కోరమీ రాజ్ కుమార్,ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు,రాష్ట్ర సమితి సభ్యులు బి అజయ్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్,ఎస్.కె భాష్మియా, నల్లు సుధాకర్ రెడ్డి,కట్టెబోయిన శ్రీనివాస్,ఎన్ అశోక్ స్టాలిన్,పాల్గొన్నారు.




# దోపిడి వ్యవస్థను నిర్మూలించేది ఉద్యమకారులే:

## రాష్ట్ర సంఘ నాయకులు శాంతక్క

*భీమదేవరపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

దోపిడి వ్యవస్థను తుదిముట్టించి నిర్మూలించేది ఉద్యమకారులే అని రాష్ట్ర బంధుమిత్రుల సంఘం నాయకురాలు శాంతక్క అన్నారు. ఆదివారం రోజున వంగర గ్రామంలోని కాశ వేని రవి వర్ధంతి కార్యక్రమంలో హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పేరిట అడవులను చేస్తూ మావోయిస్టు నేపంతో ఆదివాసులను హత్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం ఉన్నన్ని రోజులు మావోయిస్టు లు ఉంటారని భూమికోసం భుక్తి కోసం పోరాడుతున్న ఉద్యమకారులను బూటకపు ఎన్కౌంటర్లతో హత్యలు చేస్తున్నారు అని అన్నారు. ఆదివాసుల కాళ్ళ కింద ఉన్న 27 రకాల ఖనిజ సంపదను ఆదాని అంబానీలకు అందజేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించిన ఉద్యమకారులు నిర్మూలిస్తారని అన్నారు. అమరుల త్యాగాలకు ఎర్రజెండా ఏరుపెక్కి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విప్లవ రచయితల సంఘం నాయకులు బాలసాని రాజయ్య, పౌర హక్కుల సంఘం నాయకులు సంజీవ్, ప్రజా ఫ్రంట్ నాయకులు ఆముదాల అంజన్న, శేఖర్ కుమారస్వామి కార్మిక నాయకులు రాజన్న, సదయ్య, బంధుమిత్రుడు గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# రాజీవ్ యువ విక్నాస పత్నాక మరోసారి తేది పెంచాలి

**మ్యానువల్ పద్ధతిని కొనసాగించాలి.....**

**తెలంగాణ అంబేద్కర్ సంఘం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్....**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో అంబేద్కర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు వారు ఈ సంధర్భంగా



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి బీసీ మైనార్టీలకు 6వెయ్యాల కోట్లతో 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు కార్పో రేషన్ ద్వారా నిరుద్యోగ సమస్య ను నిర్మూలించుటకు ముఖ్యమంత్రి ఒక బృహత్తరమైన పథకం ఏర్పాటు చేసినప్పటికీ . వీతీలీలీలీ ఆన్లైన్ ద్వారా లబ్ధి దారులకు దరఖాస్తులు కావడం లేదని నిరుద్యోగులు నిరాశ చేద్దు తున్నారు ఈ పథకం నేటితో ముగియునుండడముతో నిరుద్యోగ యువత కలత చేందుతున్నారు కావున ప్రభుత్వం మరో సారి గడువు పెంచి "మ్యాన్యవల్ " పద్ధతిని కొనసాగించాలని అంబేద్కర్ నాయకులు గొర్రె థామస్ ఈ సంధర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కుల దృవీకరణ పత్రాలు ఆన్లైన్ సర్వర్లు మోరాయించడంపై కుల ధ్రువీకరణ పత్రాలు ఇతర పత్రలు అన్లైన్ లో పత్రలతో ప్రభుత్వానికిసమస్యగామారిందని.సంబంధిత అధికారులు చొరవతీసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపాలని గొర్రె థామస్ మీడియా ద్వారా తెలిపారు...

# గ్రామాల్లో బెల్ట్ జోరు పట్టించుకోని అధికారులు

*నడికూడ, ఏప్రిల్ 13,ప్రభాతవా*

నడికూడ మండల పరిధి గ్రామాల్లో బెల్టు దందా జోరుగా సాగుతుంది. గ్రామాల్లో కిరాణా షాపుల్లో మందు విరివిరిగా దొరుకుతుంది. కొన్నిచోట్ల పేరుకే కిరాణా షాపు పెట్టుకొని లోపల అంతా సిట్టింగ్ ఏర్పాట్లు చేసి బెల్ట్ షాప్ నడిపిస్తున్నారు. సంబంధిత అధికారుల తనిఖీలు నామమాత్రంగా ఉండడంతో గ్రామాల్లో బెల్ట్ దందా విపరీతంగా సాగుతుందనే ఆరోపణలు గ్రామాల్లో వినబడుతున్నాయి. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైన్స్ కు అటాచ్ గా మరోకౌంటర్ ఏర్పాటు చేసుకొని అధిక ధరలకు గ్రామాల్లోని బెల్ట్ షాపులకు విక్రయించడం జరుగుతుంది. ఒక క్వార్టర్ బాటిల్ కు అదనంగా 20 రూపాయలు. బీర్ బాటిల్ పై 20 రూపాయలు అధిక ధరతో బెల్ట్ షాపుకు విక్రయిస్తే బెల్ట్ షాపులో మరో 20 రూపాయలు పెంచి బెల్ట్ నిర్వహకులు అమ్మడం జరుగుతుంది. అంటే ఎమ్మార్పీ ధర కంటే ఒక క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలకు అదనంగా బెల్ట్ షాపులో పెట్టి కొనాల్సి వస్తుంది. అంతేకాకుండా గ్రామాల్లో బెల్ట్ షాపులో మద్యం అందుబాటులో ఉండడం వలన గ్రామాల్లో వ్యవసాయ పనులకు వెళ్లి రోజంతా కష్టపడి సంపాదించినదాంట్లో సగం బెల్ట్ షాపులోనే ఖర్చు పెడుతున్నారు. దీంతో సామాన్య కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని గ్రామాల్లో తనిఖీ నిర్వహించి బెల్ట్ షాపులను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



# అంబేద్కర్ జయంతి విజయవంతం చేయండి;

**మండల మహనీయుల సంఘం చైర్మన్ కొలుగూరి రాజు**

*భీమదేవరపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని కొలుగురి రాజు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు ఆతీతంగా 134వ అంబేద్కర్ జయంతి దళిత బహుజన నాయకులు, అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపిటీసీలు మాజీ ప్రజాప్రతినిధులు తెలంగాణ ఉద్యమకారులు అంబేద్కర్ వాదులు మహిళా సంఘం నాయకురాలు విద్యార్థి సంఘం నాయకులు యువకులు మేధావులు వివిధ కుల సంఘ నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయగలరని కోరారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, తో పాటు మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డ్యాగాల సారయ్య మాట్ల వెంకటస్వామి కండే సుధాకర్ మాడుగుల అశోక్ ఏల్తూరి ప్రేమ్ రాజ్, పోగుల శ్రీకాంత్, తాళ్లపల్లి మధుకర్ తదితరులు పాల్గొన్నారు

జనగామ వార్త

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలి

## - టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు

*జనగామ టౌన్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :* ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్ యుటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని టీఎస్‌యుటీఎఫ్ కార్యాలయంలో యుటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేయాలి అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లో గడపగడపకు తిరిగి విద్యార్థులను నమోదు కృషి చేయాలన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లలకు విద్యనందిస్తూ బడులను బలోపేతం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఉంటేనే పాఠశాలలు ఉంటాయి… పాఠశాలలుంటేనే



ఉపాధ్యా యులు ఉంటారనే విషయాన్ని గ్రహించా లన్నారు. హక్కులతో పాటు బాధ్యత లను నిర్వహించాల న్నారు. అంతకు ముందు టీఎస్ యుటీఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరణ చేసి యుటీఎఫ్ పతాకానికి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మదారి వెంకటేష్, జిల్లా కార్యదర్శులు కృష్ణ, కృష్ణ మూర్తి శ్రీహరి, మండలాల బాధ్యులు, ఆగయ్య, శ్రీనివాస్, ఉప్పలయ్య, మహేష్, నర్సింహులు, రాజమల్లు, సయ్యద్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేతికి అందిన పంట నేలపాలు

### - రైతుల కష్టం కన్నీళ్లపాలు

*చిల్పూర్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*





చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి, లింగంపల్లి, బొంతగట్టునాగారం మల్కాపక్క గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం సమయంలో కుండాపోతగా భారీ వర్షం కురిసింది. వర్షంతో పాటు వడగాళ్ల వానతోపాటు రాళ్ల పడటంతో రైతులు కన్నీటివిర్యంతమయ్యారు. చేతికి అందిన పంట నేల పాలు అయ్యిందని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని దుఃఖంతో కుమిలి పోయారు. కాయ కష్టం చేసి నీరు అందక ఉన్న బంగారం కుదవపెట్టి బోర్లు వేసి, బావులు పూడికతీపిచ్చి అప్పు కట్టుకున్నమనుకున్న సమయంలో దేవుడు పండిన పంటను భూమిపాలు చేసిండు అని శోకసంద్రంలో మునిగిపోయారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

*రఘునాథపల్లి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*



రఘునాథపల్లి మండలంలోని గబ్బెట గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను శ్రీరామదాసు సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాన్యపు సిద్దేశ్వర్, పులి రామాంజనేయులు, రఘునాథపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల సుధాకర్, కోశాధికారి వెలిశాల పెద్దఅంజయ్య, భజన మండలి అధ్యక్షులు పెండేల లక్ష్మయ్య, అల్లాడి రవి, గొల్లపల్లి ఈశ్వరమ్మ, గుడిపల్లి తిరుమల, తాళ్లపల్లి జ్యోతి, రంగు వసంత, హనుమాన్ భక్తులు అంగరంగ వైభవముగా అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు.

## ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షునిగా కూరెల్లి చిన్నఉపేందర్

*రఘునాథపల్లి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*



రఘునాథపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆర్యవైశ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోకల శివకుమార్‌గుప్తా, మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి సోమేశ్వర్ తెలిపారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షునిగా మండలకేంద్రానికి చెందిన కూరెల్లి చిన్న ఉపేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గందె రవి, కోశాధికారిగా గందె లిరిల్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కౌన్సిల్ మెంబర్ పోకల శివకుమార్ గుప్తా, మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి సోమేశ్వర్, కూరెల్లి పెద్ద ఉపేందర్, ఒరుగంటి శంకర్ లింగం, బచ్చు చిరంజీవి పాల్గొన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

*జనగామ టౌన్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :* ఈనెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమాధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉదయం 9గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని, ఈ జయంతి వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా బొడ్రాయి, దుర్గమ్మ ప్రథమ వార్షికోత్సవ పండుగ

*తరిగొప్పుల, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*



తరిగొప్పుల మండలకేంద్రంలో మూడురోజులుగా జరుగుతున్న పెద్దమ్మ, ఎల్లమ్మ,దుర్గమ్మ గ్రామదేవతల బొడ్రాయి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. డప్పు దరువులతో, పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య ,మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి దేవతా మూర్తులకు జలాభిషేకం, బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు చల్లంగా ప్రజలు అమ్మవారిని వేడుకున్నారు. గ్రామ పంచాయతీ,పండుగల నిర్వహణ కమిటీ, సహాయ సహకారాలతో ప్రథమ వార్షికోత్సవ పండుగ నిర్విఘ్నంగా ఆదివారం ముగిసింది.

## మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా పాలుదాసరి రాము నియామకం

*నల్లబెల్లి, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త)*




వరంగల్ జిల్లా మెపా కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులు, మెపా రాష్ట్ర నాయకులు, తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి ప్రభాకర్ ముదిరాజ్ సహకారంతో నల్లబెల్లి మండలానికి చెందిన పాలుదాసరి రాముముదిరాజ్ వరంగల్ జిల్లా మెపా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి ప్రభాకర్‌కు,రాము మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులిదేవేందర్‌కు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పులి ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, రాష్ట్ర నాయకులు మట్టపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*ఖానాపురం, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త)*



మనుబోతులగడ్డ మరియు బండమీది మామిడి తండా గ్రామాలలో ఏప్రిల్ 27వ తారీకు బిఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహాక సమావేశాలు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో మనుబోతులగడ్డ ఇంచార్జ్ వల్లెపు శ్రీను, బండిమీదిమామిడి తండి ఇంచార్జ్ మాజీ మండల కోఆప్షన్ మెంబర్ డా.ఎస్కే.మస్తాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు, మోతీలాల్,మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, సొసైటీ డైరెక్టర్ అశోక్, ములుకుంట్ల యాకయ్య, మీట్య, ఈర్య, మీరాసాహెబ్, బొంత సారయ్య, ఏకాంతం, సురేష్, దేవేందర్, రహీం పాషా, రవికుమార్, కుమార్, సాయిలు, దున్నపోతుల ఎల్లస్వామి, కొరివి రాంబాబు, జున్ను జావేందర్, బోడ రాజేందర్, దేవిలాల్, బోడ వీరన్న, బద్రు, బోడ వెంకటేష్, గొడుగు ఐలోని తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమం

*నల్లబెల్లి, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త)*



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సమ్మాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం శుద్ధి కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ మండల కన్వీనర్ బోట్ల ప్రతాప్, మండల నాయకులు పెరుమాండ్ల కోటి, ఊటుకూరి చిరంజీవి, భూక్యా మైభూ, బత్తిని మల్లికార్జున్, చుక్క శ్రీకాంత్, మురికి మనోహర్ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభపై నేడు సమావేశం

*చెన్నారావుపేట, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త)*



ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లపై నేడు మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న తెలిపారు. కావున మండల నాయకులు, మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరై విజయంతం చేయాలన్నారు.

# అక్రమ కేసులను రద్దు చేయాలి

## - అంబేద్కర్‌కు వినతిపత్రం

నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను ఆపాలని ఆందోళన చేసినందుకు తమపై అక్రమ కేసులను పెట్టారని ఇట్టి కేసులను తక్షణమే ఎత్తివేయాలని రామనగర్ భూపోరాట కమిటి కన్వీనర్ మంద ప్రకాష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను రక్షించాలని పోరాడటం తప్పా అని వివోపి చట్టాన్ని ఉల్లంఘించిన తహసీల్దార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలకు అనుమతులు రద్దు చేయాల్సిందిపోయి అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అక్రమ కేసులను బనాయించారన్నారు. సర్వే నెంబర్ 121లోని ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని భూపోరాట కమిటి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా పోరాటాలు చేస్తున్నామన్నారు. 2010లో దళితులు నిరాహార దీక్షలు చేసి గుడిసెలు వేశారని నాడు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ దళితులకు మద్దతుగా నిలిచి కలెక్టర్‌తో మాట్లాడారని అప్పటి జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ ఇట్టి స్థలాన్ని సందర్శించి భూమిని రక్షిస్తామని హామి ఇచ్చారన్నారు. సర్వే చేపట్టి 4 ఎకరాల ఆరు గుంటల స్థలం చుట్టు హద్దులు పాతారని తెలిపారు. ఇట్టి భూమి నుంచి బిపిసిఎల్ పెట్రోల్ బంక్ నిర్వాహణకు 11 గుంటల స్థలాన్ని రెవిన్యూ అధికారులు లీజుకు ఇచ్చారని పలు కారణాల వల్ల పెట్రోల్ బంక్ లీజు రద్దయిందన్నారు. అప్పటి అధికారులు పివోటి యాక్టు ప్రకారం భూమి రెగ్యూలర్ చెల్లుబాటు కాదని తెలిపారు. 2010లో అప్పటి తహసీల్దార్ అవినీతికి పాల్పడి పాతదరఖాస్తులు ఆసరా చేసుకొని అక్రమంగా పీవోటి యాక్టుకు విరుద్దంగా రెగ్యూలరైజ్ చేశారన్నారు. 2010కి ముందే బంకు మూతపడి ఉందని బంకుకు కేటాయించిన భూమిని కొంత మంది ప్రైవేటు వ్యక్తులకు ఎలా సొంతం చేస్తారని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు లేక ఎంతో మంది దళితులు ఇబ్బందులు పడుతున్నారని ప్రైవేటు వ్యక్తులు భూ అక్రమణ చేసి ఇల్లు నిర్మిస్తుంటే అధికారులు వారికి వంత పాడుతూ పోరాటాలు చేసిన వారిపై కేసులు పెట్టడం సరికాదని ఇప్పటికైనా అక్రమ కేసులు ఎత్తివేయాలని లేనిపక్షంలో భూపోరాట కమిటి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పసునూరి యశోద, గనిపాక ఇంద్ర, కోల లక్ష్మి, వరలక్ష్మి, కంజర్ల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో శనివారం గుడి చైర్మన్ ఊడుగుల వేణు ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పూజారి చేత కళ్యాణం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలయానికి చేరుకుని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మొక్కులు చెల్లించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ వట్టే తిరుపతి రెడ్డి, వ్యవసాయ శాఖ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, అమీనాబాద్ మాజీ సర్పంచ్ రమేష్, తోకల శ్రీనివాస్ రెడ్డి, నన్నేబోయిన రమేష్, మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి, సిద్దన మంచాల సదయ్య, అందే వెంకటేశ్వర్లు, మాజీ కాంగ్రెస్ సర్పంచ్, పెరుమాండ్ల లక్ష్మారెడ్డి, రమేష్, పెరుమాండ్ల మల్లారెడ్డి, బల్గూరి నరేందర్ రెడ్డి, అనుమాండ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడ జాతి ఐక్యతను ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ

### -గుగులోతు రామస్వామినాయక్

నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



లంబాడ జాతి ఐక్యతను ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ లంబాడ జాతి ఆత్మీయ సదస్సును అధికార బలంతో భగ్నం చేసిందని మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ అన్నారు. ఈ నెల 13న నర్సంపేట టౌన్‌లోని సిటిజన్ క్లబ్ నందు మద్యాహ్నం 2గంటలకు జరగు వరంగల్ జిల్లా లంబాడ గిరిజనుల ఆత్మీయ సదస్సుకు లంబాడాలు రాజకీయపార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ లంబాడాలకు చేస్తున్న మోసంపై ప్రశ్నించకుండా చేసే కుట్రలో భాగంగా మీటింగ్‌కు అనుమతి లేదంటూ పోలీస్ బలగంతో నిర్వహన ఏర్పాటు చేస్తున్న నన్ను గృహనిర్భందం చేయడం శోచనీయమన్నారు. లంబాడ ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న లంబాడా సోదరులకు టార్గేట్‌గా పోలిసులు గృహ నిర్బందం చేయడం దుర్మార్గమన్నారు. లంబాడి ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లంబాడాలకు క్యాబినెట్లో మంత్రిని పెట్టకపోవడం లంబాడాను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న సంగతి బహిర్గతం కాకూడదన్నారు. అనే కోణంలో ఆత్మీయ సదస్సును భగ్నం చేశారన్నారు. ప్రత్యేక గ్రామపంచాయతీగా ఉన్న తండాలను విలీనం చేస్తూ గిరిజనులను రాజకీయ గుర్తింపు లేకుండా చేస్తున్నారు. లంబాల అభివృద్ధిఖి తండాలను గ్రామ పంచాయతీ రిజర్వేషన్ పెంపు సేవాలాల్‌ళ మహారాజ్ జయంతి లాంటి ఏర్పాట్లు చేసే ఒక చురుకైన నాయకుడుగా చలామణి అవుతున్న జాతి బిడ్డనైన నన్ను అడ్డుకోవడంను లంబాడా జాతి యావత్ గమణిస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక జనాభా 40వేల పైగా గల లంబాడా జాతి ఐక్యతతో చైతన్యం పొందుతే మా సీటుకు మోసం వస్తుంది అనే కుట్రలో భాగమే నా అరెస్టు అన్నారు.

## బాప్టిస్టు చర్చిలో చలివేంద్రం ఏర్పాటు

నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



పట్టణంలోని కల్వరి బాప్టిస్టు చర్చిలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. యేసు క్రీస్తు శాంతి మార్గాన్ని ఆచరించే క్రమంలో సంఘం సభ్యులకు వేసవిలో దాహార్తి తీర్చాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షులు మారెపెల్లి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సదిరం దేవేందర్, కోశాధికారి పరికి ప్రశాంత్, సలహాదారుడు ఆకునూరి సాంబయ్య, జెరిపోతుల ప్రభాకర్, జన్ను శ్రీనులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ సభ్యుడికి సన్మానం

చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



వరంగల్ బార్ అసోసియేషన్ ఈసి మెంబర్ మర్రి రాజును మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం సన్మానించారు. ఇటీవలే చెన్నారావుపేట గ్రామానికి చెందిన మర్రి రాజు వరంగల్ న్యాయస్థానంలో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. కాగా ఇటీవలే ఎన్నికల్లో ఈసీ మెంబర్‌గా అత్యధిక ఓట్లతో గెలుపొందారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఎస్‌సి 1995-96 బ్యాచ్‌కి చెందిన తోటి మిత్రులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మిత్రులు కుండే కుమారస్వామి, దొంతి మంజుల, ముదురు రమేష్, కలకోటి వీరభద్రయ్య, గోపు భూపాల్ రెడ్డి, బొంత రవీందర్, కేశబోయిన నరసింహరాములు, ఉప్పుల వీరస్వామి, దొంతి సంతోష్, వరంగంటి సంతోష్, చెవ్వ రాజేంద్రప్రసాద్, కుసుమ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్యకు నివాళి

నల్లబెల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో వనజీవి రామయ్య చిత్రపటానికి దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాలోతు మోహన్‌లు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహిత వనజీవి రామయ్య ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం బాదాకరమని కోటి మొక్కలను నాటి వృక్షాల సంరక్షణకు నిత్యం పాటుపడుతూ తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన పర్యావరణ తత్వవేత్త పర్యవరణ పరిరక్షణఖు చెట్టే ప్రధాన భూమిక పోషిస్తాయని మానవునికి ప్రాణవాయువు చెట్ల ద్వారా లభిస్తుందని ఎనలేని కృషి చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు దుగ్యాల సంపత్‌రావు, లోనె లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### -మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ

నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



నర్సంపేట రూరల్ మండలంలోని రాజపల్లి గ్రామానికి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆదివారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పార్టీని స్థాపించి 25ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభను పార్టీ ఏర్పాటు చేస్తుంది అని ఈ సభను అందరు కదిలి జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్టీనీ ఏర్పాటు చేసి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించి 10ఏళ్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన పార్టీ మన బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పొన్నం రమేష్, కార్యదర్శి గోపు వీరారెడ్డి, ఉప అధ్యక్షులు గోనె కొమురయ్య, కోశాధికారి గుండు సారయ్య, నూనె కుమారస్వామి, రగుపతి, యూత్ అధ్యక్షులు సాదబోయిన ప్రసాద్, రాజు, రఫీ, కోటి, అనిల్, నరేష్, వీరాస్వామి, నర్సయ్య, శ్రీకాంత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# సురక్షల అరుదైన చికిత్స

భూపాలపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సురక్షా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో శనివారం రాత్రి అరుదైన మరియు సంక్లిష్టమైన అపెండిక్స్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. సరసమైన ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలకు నిలయం వైద్యరంగంలో అద్భుతమైన సాధనలో అగ్రస్థానంలో ఉన్న సురక్షా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యొక్క నిపుణులైన సర్జికల్ టీం 15 సెం.మీ పొడవు కలిగి వెనుకకు వంగి ఉన్న అపెండిక్స్ ని విజయవంతంగా తొలగించి, రికార్డ్ సృష్టించింది. ఇది చాలా అరుదైన మరియు సవాలుగా ఉన్న కేసు. రోగిని తీవ్రమైన కడుపు నొప్పితో హాస్పిటల్లో చేర్పించబడగా ఈ అసాధారణమైన స్థితిని గుర్తించిన వైద్యులు, అపెండిక్స్ యొక్క



అసాధారణ పొడవు మరియు వెనుకకు వంగి ఉండటం వల్ల శస్త్రచికిత్స సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని గమనించారు. ఈ శస్త్రచికిత్సను నిర్వహించిన డాక్టర్ డాక్టర్ రామ్ ప్రసాద్ రెడ్డి వివరిస్తూ, ఇది చాలా కష్టమైన కేసు, కానీ మా టీం యొక్క నైపుణ్యం మరియు హాస్పిటల్ యొక్క మంచి సదుపాయాలు ఈ శస్త్రచికిత్సను సఫలంగా ముగించడానికి దోహదపడ్డాయి అని చెప్పారు. సురక్షా హాస్పిటల్, తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో మరోసారి తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది. రోగి ప్రస్తుతం బాగున్నారు మరియు వైద్యులు, హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ నిర్వాహకులు, మేనేజింగ్ డైరెక్టర్ గూటం. రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సవాలుగా ఉన్న కేసులను విజయవంతంగా నిర్వహించడం మా టీం యొక్క నైపుణ్యాన్ని చాటుకుంటుంది. ఈ విజయం, అందరికీ సరసమైన ఖర్చుతో ఉత్తమ వైద్య సేవలు అందించే మా లక్ష్యాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు. ఈ విజయం ద్వారా, సురక్షా హాస్పిటల్ అధునాతన సాంకేతికత, నిపుణులైన వైద్యులు మరియు రోగులకు అనుకూలమైన సేవలతో ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలుస్తుంది.

## విద్యుత్ షాక్ సర్క్యూట్ తో పెంకుటిల్లు దగ్ధం

రేగొండ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగి పెంకుటిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బండి అశోక్ గౌడ్ ఉదయం భార్యతో కలిసి వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇంట్లో విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగి మంటలు లేసి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న నగదు తో పాటు, బియ్యం నిత్యవసర సరుకులు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో సుమారు 3లక్షల ఆస్తి నష్టం వాటిలినట్లు బాధితులు రోదిస్తూ తెలిపారు. నిరుపేద అయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## శ్రీపాదరావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 26 వా వర్ధంతి వేడుకలను ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి హాజరయ్యారు. భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభను గొప్పగా నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించిన దుదిల్ల శ్రీపాద రావు మన మధ్యలో లేకపోవడం భాదకరమని, ఆయన అడుగుజాడల్లో ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టీయూసీ నాయకులు కృషి చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరి మధు ,మంజల రవీందర్, వెన్నపురెడ్డి మహేష్, ఓ బి సి ఎంప్లాయిస్ బ్రాంచ్ కార్యదర్శి నవీన్, బ్రాంచ్ నాయకులు బొద్దు అశోక్ , కె. శంకర్ , రవికిరణ్, ఐఎన్టియుసి నాయకులు మండల శ్రీనివాస్, సజ్జనపు అశోక్ , అజీమ్, శ్రీనివాస్, తిరుపతి, శ్రీకాంత్, సంతోష్ , సర్వేష్ వెంకటేష్ పాల్గొన్నారు ..

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

డిటిఎఫ్

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 13, ప్రభాత వార్త:



రాష్ట్రంలో వివిధ విభాగాలలో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజున డి టి ఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు పోరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఈ లింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే కంటే ముందు తమ మేనిఫెస్టోలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని అనేక వాగ్దానాలు చేశారని కానీ గద్దనెక్కిన తర్వాత ఆ వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. పిఆర్సి అమలు ఐదు డిఏలు ఇవ్వకపోవడం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పిన వాగ్దానం మిగిలే ఉందన్నారు ఆదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో మోడల్ స్కూల్స్లలో గురుకుల పాఠశాలల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో నడిపిస్తున్నారని వారికి కూడా వేతనాలు ఇవ్వడంలో అనేక ఇబ్బందులు పెడుతున్నారని చాలా పాఠశాలల్లో బోధన కుంటుపడిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలంటే కొఠారి చెప్పినట్టుగా బడ్జెట్లో కనీసం 20!! కేటాయిస్తే పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో పర్యవేక్షణ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే నింపాలన్నారు కాబట్టి ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావాలంటే కామన్ స్కూల్ విధానం ఒకటే మార్గమని ఆ విధానాన్ని అమలు చేసిన ట్లయితే పై సమస్యలన్నీ లేకుండా పోతాయని పేర్కొన్నారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సభ్యులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి ఇస్తానని హామీ

రేగొండ ఏప్రిల్ 13, ప్రభాతవార్త :



మండలం దమ్మన్నపేట గ్రామంలో ప్రమాదవశాత్తు బండి అశోక్ గౌడ్ కు చెందిన పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను స్థానికులను, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్న అశోక్ గౌడ్ కుటుంబం సంపాదించుకున్న నగదు, వండించిన పంట, ఇతర వస్తువులన్నీ అగ్నికి ఆహుతి అవడంతో ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. అశోక్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని అన్నారు. తక్షణ సాయం కింద బాధిత కుటుంబానికి అందాల్సిన సాయాన్ని అందించాలని ఎమ్మార్వోకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం అశోక్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు, దుప్పట్లను అందజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## పేద బలహీనవర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదు

భారత రాజ్యాంగాన్ని
కాపాడుకోవాల్సిన
బాధ్యత అందరి పైన ఉంది
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర
సత్యనారాయణ రావు
రేగొండలో రాజ్యాంగ
పరిరక్షణ పాదయాత్ర

రేగొండ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

బిజెపి ప్రభుత్వంలో పేద, బడుగు బలహీనవర్గాల ఆకాంక్షలు నెరవేరడం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ యాత్ర రేగొండ పాత బస్టాండ్ నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు సాగింది. అక్కడ మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూల మాల వేశారు. బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న వారితో రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు యాత్రనుద్దేశించి మాట్లాడారు. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షి గా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,

## త్రుటి లో తప్పిన ప్రమాదం

కరెంట్ పోలు ను ఢీ కొట్టిన కారు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై లారీని ఓవర్ టేక్ చేయబోయి కరెంట్ పోలు ను ఢీ కొట్టిన కారు.. భూపాలపల్లి నుండి పరకాల వైపు వెళ్లే మార్గంలో రిలయన్స్ పెట్రోల్ పంపు వద్ద టీఎస్ 08 ఈఎన్ 7770 గల కారు పరకాల వైపు వెళుతున్న క్రమంలో అదే మార్గంలో వెళ్తున్న లారీని సైడ్ కొట్టే క్రమంలో అతివేగంగా వెళుతున్న కారు లారీ వెనుక వైపు ఢీ కొట్టి పక్కనే ఉన్న కరెంటు పోల్ను ఢీ కొట్టింది.. కారులో ఉన్న ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అవడంతో ప్రాణాపాయం తప్పింది. కారులో ఉన్న భార్యాభర్తలకు గాయాలయ్యాయి.. సంఘటన స్థలానికి భూపాలపల్లి బ్లూ కోర్ట్స్ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు..

# ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మానం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్13,ప్రభాతవార్త: ఇటీవల అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు విజయవంతంగా నిర్వహించినందున మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌కు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జిల్లాలో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఎమ్మెల్యే విజయవంతంగా నిర్వహిస్తూ తన భక్తిని చాటుకుంటున్నారన్నారు. ఇకముందు కూడా ఎమ్మెల్యే సారథ్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తామంతా పాలుపంచుకుంటామన్నారు. ఓం నారాయణ లోయ, గుర్నాదరావు, పద్మం ప్రశీణ్, నర్సింహరావు, ఎడ్ల రమేష్, నారాయణ, వీరన్న, శ్యామ్, సురేష్‌నాయుడు, గిరిధర్ గుప్తా, దిలీప్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







## ప్రజలు సుభిక్షంగా ఉండాలి

మరిపెడ,ఏప్రిల్13,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, రవినాయక్‌లు అన్నారు. ఆదివారం స్థానిక మాకుల వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల లక్ష్మణాచార్యులు వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం వారు నూతనంగా ప్రతిష్ఠించిన మారెమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ నెల 26న వేంకటేశ్వరస్వామి బండ్లుతిరుగుట వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## గంగమ్మతల్లి దీవెనలతో ప్రజలకు సుఖసంతోషాలు

**-మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మరిపెడ,ఏప్రిల్13,ప్రభాతవార్త:



శ్రీ గంగమ్మతల్లి దీవెనలతో గ్రామప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో తులతూగాలని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రాంపురం గ్రామంలో గంగమ్మతల్లి దేవాలయ కమిటీ యాదవకులం సంఘం వారిచే గంగమ్మతల్లి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రసిద్ధ మహిమ గల గంగాదేవి ఆశీస్సులతో ప్రజలందరు ఆనందోత్సవాలతో జీవితాలను గడుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్, గాదె అశోక్‌రెడ్డి, రామడుగు అచ్యుతరావు, కొమ్ము నరేష్, వెంకన్న, రాంబాబు, రవీందర్, రఘు, హరిచరణ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రంగారెడ్డి, ముఖేష్, రాంపల్లి రవి, పరుశురాములు, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ నాయకుల ఆర్భాటం

**-బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు**

మరిపెడ,ఏప్రిల్13,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ లబ్ధికోసమే కేంద్రప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యాన్ని రాష్ట్రప్రభుత్వం ఇస్తున్నట్లు ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు. ఆదివారం మండలంలోని చిల్లంచెర్ల గ్రామంలో రేషన్ దుకాణాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డుదారులకు ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున అందిస్తుంటే రాష్ట్రప్రభుత్వం కేవలం ఒక కేజి మాత్రమే అందిస్తూ మొత్తం రేషన్‌బియ్యం తామే అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలుచేయలేదన్నారు. ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం, వృద్ధాప్య పెంచన్ రూ. 4వేలు ఎటుపోయాయని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మాటలు వినే స్థితిలో ప్రస్తుతం ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే యుటిఎఫ్ లక్ష్యం

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్13,ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే టిఎస్ యుటిఎఫ్ లక్ష్యం అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సంజీవ ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఒకే సంఘం అని మహనీయుల త్యాగాల వారసత్వంతో ప్రభుత్వ విద్య అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం పోరాడుతూ ఉపాధ్యాయుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి ఉద్యమాల నిర్మాణంలో చిరునామాగా నిలిచిన సంఘం టిఎస్ యుటిఎఫ్ అని కొనియాడారు. ప్రై ప్రైమరి పాఠశాలలను ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. పిఆర్‌సి రిపోర్ట్ తెప్పించి 30శాతం ఫిట్‌మెంట్ తగ్గకుండా అమలు చయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్, జిల్లా కార్యదర్శులు హుస్సెన్, మంజుల, హరినాయక్, సంజీవ, మండలాల బాధ్యులు ఎం.కుమార్, రాజశేఖర్, ఫిరోజ్, ఉపాధ్యాయులు బి.రాంజీ, రాజు, సోమేశ్వర్, సత్తార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మరిపెడ,ఏప్రిల్13,ప్రభాతవార్త:

మరిపెడ మున్సిపాలిటికేంద్రంలోని సిద్ధార్థ స్కూల్‌లో 1998-99-2000సంవత్సరంలో చదువుకొని 25సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనందాన్ని పంచుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాలం రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సునిత, విద్యాసాగర్‌రెడ్డి, విజయ్‌కుమార్, కృష్ణారెడ్డి, బ్రహ్మాచారి, శేఖర్, అమీన్, సంధ్యారాణి, శిరీష, విద్యార్థులు డాక్టర్ రవి, గంధసిరి కృష్ణ, కిషన్, కృష్ణ, బిక్షపతి, అర్చన, జ్యోతి, లక్ష్మి, సుహాసిని, బాలాజి తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలకు వ్యతిరేకంగా మోదీ సర్కార్ పనిచేస్తుంది

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్13,ప్రభాతవార్త:



ముస్లింలకు వ్యతిరేకంగా కేంద్రంలో మోదీ బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని వక్ఫ్ బోర్డు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఉర్దూ ఘర్ షాదిఖాన కంకర బోర్డులో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికే బిల్లు తెచ్చారని, ముస్లిమేతరున్ని సభ్యునిగా ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. మా దృష్టిలో వక్ఫ్ ఒక ప్రార్థనా స్థలం అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలకు తీవ్ర నష్టం జరుగుతుందని బిల్లుపై మరోసారి మోదీ ఆలోచన చేయాలన్నారు. ఈ సమావేశంలో దోలి సత్యనారాయణ, పిల్లి సుధాకర్, గుగ్గిళ్ల పీరయ్య, భీమానాయక్, సంజీవరావు, బొడ్డుపల్లి ఉపేందర్, మైస శ్రీనివాస్, రఘు, మల్లారెడ్డి, చుంచు శ్రీశైలం, లింగయ్య, పెరుకు కుమార్, రమేష్, సత్యనారాయణ, సాయికుమార్, కమిటీ సభ్యులు ఫరీద్, ఖలీల్, వాహెద్, ముఫ్తి అలంగీర్, పాషా, ఆసీఫ్, అక్బర్, యాసుఫ్, మహ్మద్ నయీమ్, ఇస్మాయిల్, జాకీర్‌బాషా, ఫజల్, హుస్సెన్, రియాజ్, నజీర్, అక్రమ్, సాబీర్, నాసర్, కలీమ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి పరిశీలకులుగా పోరిక బలరాంనాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్13,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి పరిశీలకులుగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్‌ను నియమిస్తూ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ అధినాయకత్వం 43మంది ఏఐసిసి పరిశీలకులను నియమించగా అందులో తెలంగాణ నుండి పోరిక బలరాంనాయక్, వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్‌లు ఉన్నారు.

# చదువుతో ఏదైనా సాదించొచ్చని నిరూపించిన అంబేద్కర్

**-అందరికి ఆదర్శప్రాయుడు అంబేద్కర్**

**-రాజ్యాంగంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్**

**-నేటి తరాలకు ఆయనే ఆదర్శం**

*మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్13, ప్రభాతవార్త*

చదువుతో ఏదైనా సాదించవచ్చని చెప్పడానికి డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ జీవతమే గొప్ప నిదర్శనం. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జి అంబేద్కర్. ఆయనో గొప్ప ఆర్ధికవేత్త. గొప్ప రాజకీయ వేత్త, సామాజిక సంఘ సంస్కర్త. అన్ని వర్గాలకు రాజ్యాగంలో చోటు కల్పించడమే కాకుండా సమాన హక్కులు కల్పించిన మహా మేధావి అంబేద్కర్.

– **అంబేద్కర్ జీవిత చరిత్ర:** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 1891ఏప్రిల్14న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన మౌ(ఇప్పటి మద్యప్రదేశ్) అనే గ్రామంలో రాంజీ మలోజి సాక్పాల్, భీమాభాయ్ దంపతులకు 14వ సంతానంగా అంబేద్కర్ జన్మించాడు. అతని అసలు పేరు భీమ్‌రావు రాంజి అంబావడేకర్. ఇతని తండ్రి బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సుబేదారిగా పనిచేశాడు. అతని ఆరేళ్ల వయసులోనే తల్లి మరణించింది. అంబేద్కర్ మహర్ కులంలో జన్మించినందున చిన్నతనంలోనే అంటరాని తనాన్ని ఎదుర్కొన్నాడు. పాఠశాలకు వెళితే ఇతర పిల్లలతో కలువకుండా, మాట్లాడకుండా గదిలో మూలకు కూర్చుండోబెట్టేవారు.

**-విద్యభ్యాసం:**అంబేద్కర్ ప్రాధమిక విద్య పూర్తి అయిన తర్వాత ముంబైలోని ఎల్ఫిన్‌స్టోన్ హైస్కూల్లో చేరాడు. అంబేద్కర్ విద్యార్ధిదశలో ఉపాద్యాయుడు అడిగిన ప్రశ్నకు బదులు



ఇవ్వడానికి వెళ్లగా తోటి విద్యార్థులు తమ బాక్సులకు అంబేద్కర్ గాలి సోకుతుందని అలా అయితే మేము బోజనాన్ని ముట్టుకోబోమని అన్నారు. బరోడా మహరాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25రూపాయల విద్యార్ది వేతనంతో 1912లో బి.ఏ పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యారు.వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. పై చదువులు చదవాలన్న లక్ష్యంతో ఉద్యోగంలో చేరలేదు. విదేశంలో చదువు పూర్తిచేసిన తర్వాత బరోడా సంస్థానంలో పదేళ్ల పనిచేసే షరతుపై 1913లో రాజు ఆర్థిక సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరాడు. అమెరికాలో చదువుకునే రోజులల్లో ఒక్క పూటే భోజనం చేస్తూ డబ్బులు మిగిలించుకొని పుస్తకాలు కొని చదివేవాడు. 1915లో ఎం.ఏ, 1916లో లండన్‌లో ఎక్కువగా లైబ్రెరిలో అన్నిదేశాల పుస్తకాలను చదివాడు. అనంతరం పిహెచ్‌డి పట్టాను పొందాడు. 1917లో అంబేద్కర్ స్వదేశం వచ్చాడు. ఒక దళితుడు అంత గొప్ప పేరుతెచ్చుకోవడం ఆనాటి అగ్రవర్ణాలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. శాయాజిరావ్ సంస్థానంలో సైనిక కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నాడు. మహారాజ సహాయంతో మూక నాయక్ అనే పక్షపత్రికకు సంపాదకత్వం వహించాడు. సాహుమహరాజు ఆర్థికసాయం చేసి అంబేద్కర్‌ను పైచదువులకై విదేశాలకు పంపించాడు. కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని కార్యాలయాల్లో అతనిని అస్పృశ్యునిగా చూసేవారు. 1927లో అంబేద్కర్ బహిష్కృత భారతి అనే మరాఠి పక్షపత్రికను ప్రారంభించాడు. దళితులు గుడిలోకి వెళ్లేలా కృషిచేశాడు. మహాద్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలులేకపోయినా అంటరానివారికి ఆచెరువులో ప్రవేశం లేకపోవడంతో అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువునీరు స్వీకరించారు. బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం నిత్యం ఆలోచించేవాడు. అంబేద్కర్ జీవితంలో రాజ్యాంగాన్ని రచించడం ప్రముఖమైన ఘట్టం. రాజ్యాంగ రచన సంఘటలో నియమితులైన ఎడుగురులో ఆరుగురు వివిధ కారణాలతో దూరమవడంతో భారమంతా అంబేద్కర్ మోయాల్సి వచ్చింది. అంబేద్కర్ 1906లో జీవితభాగస్వామిగా రమాబాయిని వివాహం చేసుకున్నాడు. ఆమె 1935లో మరణించగా 1948లో డాక్టర్ శారధకబీర్‌ను వివాహం చేసుకున్నారు. అంబేద్కర్ ఆర్థికవేత్తగా, రాజకీయ నాయకునిగా, సంఘ సంస్కర్తగా అనేక విధులు నిర్వర్తించాడు. భారతదేశ మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశాడు. దళితుల సామాజిక, రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషిచేశాడు. 1956లో నాగపూర్‌లో బౌద్ధమతాన్ని స్వీకరించడంతో దళితులందరు సామూహికంగా బౌద్ధమతంలోకి మార్పిడి చేసుకున్నారు. స్త్రీ,పురుషులకు సమానహక్కు, సమాన వేతనాలు ఇవ్వాలని కృషిచేశారు. అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న తన 65వ ఏటా మరణించాడు. మరణాంతరం 1990లో భారత ప్రభుత్వం భారతర్నతను ప్రకటించింది. కొలంబియా యూనవర్సిటి లో మొదటి వందమంది లో మొదటి పేరుగా అంబేద్కర్ పేరును ప్రకటించింది. ప్రపంచంలో అధికంగా విగ్రహాలు ఉన్న వ్యక్తుల్లో అంబేద్కర్‌కు మొదటిస్థానం దక్కింది. దీంతో దేశచరిత్రలో చిరస్మరణీయ నాయకునిగా నిలిచిన నాయకుడు అంబేద్కర్. అంతటి మహోన్నత వ్యక్తిని స్మరించుకునేందుకు అతని జన్మదినం అయిన ఏప్రిల్ 14న తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించనుంది.

## ఆ "పూర్వ"సమ్మేళనం 38 సంవత్సరాల తర్వాత కలిసిన పాత మిత్రులు

*నర్సింహులు పేట,ప్రభాతవార్త*

గురువులకు సన్మానం ఉన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థులు 1986 !!87 సంవత్సరంలో జడ్పీఎస్ఎస్ నర్సింలపేట పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారంలో చదువుకున్న పాఠశాలలో కలిసి పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు అలనాటి గురువులు దాస్యం వెంకటేశ్వర స్వామి, దాస రోజు దక్షి ణమూర్తి, కొండారెడ్డి, లచ్చిరెడ్డి లను శాలువాలతో సన్మానించి పాదాభివందనం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సుదీర్ఘకాలం తర్వాత కలిసిన మిత్రులు సమాజంలోని మంచి చెడులను భావితరాలకు అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డి, రవి, వెంకన్న, సుల్తానా బేగం, మంజుల రాణి, సునీత, పద్మజ, సరళ, భిక్షం, సురేందర్ రెడ్డి, నాగిరెడ్డి, జైపాల్ రెడ్డి విజయ, వనజ, జహూర్, భద్రయ్య తిరుమలేష్, నరసయ్య, ఫజల్, మహమ్మద్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలి

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. ఆదివారం కాటారంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ..భారతరత్న , ప్రపంచ జ్ఞానశిఖరం బాబాసాహెబ్ డా.బీ.ఆర్.అంబేద్కర్ మరణం తర్వాత ఆయన భావజాలాన్ని భూమిలో పాతిపెట్టారన్నారు. పాతిపెట్టి చాలా సంతోషించారు కానీ వాళ్ళకు తెల్వదు ఆయన పాతిపెట్టిన మొలకెత్తి మహా వృక్షం అయిన ప్రపంచ దేశాలు ఆయనను కీర్తిస్తాయని అస్సలు ఊహించలేదన్నారు. ఆయనను ప్రపంచ దేశాలు కీర్తిస్తాయనడానికి ఒక్కే ఒక్క ఉదాహరణ ఆయన పుట్టినరోజును (ఏప్రిల్ 14న) ఐక్య రాజ్య సమితి జ్ఞానం పుట్టిన రోజుగా డిక్లేర్ చేసిందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రక్తాన్ని అక్షరాలుగా మార్చి బ్రాహ్మణ దోపిడీ తత్వ శాస్త్రానికి విరుగుడుగా పీడిత వర్గ విముక్తి శాస్త్రాన్ని మీకందించాను అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త, భారతదేశ రాజ్యాంగ పితామహుడుగా ప్రసిద్ధిగాంచిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఏప్రిల్ 14 నేడు సోమవారం భూపాలపల్లిలో బాతాల రాజన్న భవన్‌లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకొని, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించాలని పీక కిరణ్ కోరారు.

# తొర్రూరు వార్త

## రైతులను రారాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మహబూబాద్ ఎంపీ ప్రభుత్వ విప్ బలరాం నాయక్ డాక్టర్ రామచంద్రనాయక్**

*నరసింహుల పేట,ప్రభాతవార్త*



రైతులను రారాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మహబాద్ ఎంపీ ప్రభుత్వ విప్ బలరాం నాయక్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ముంగిమడుగు వంతాడపల గ్రామంలో ఐకెపి రాజ్యలక్ష్మి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు గతంలో ఎన్నడూ లేనివిధంగా సన్న రకం వరికి 500 రూపాయల బోనస్ కల్పించడం జరుగుతుందని కావున రైతులు ఎవరు కూడా మధ్యతరాలకు అమ్మకుండా ప్రభుత్వం కొనుగోలు చేసే కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని ప్రభుత్వం కొనుగోలు చేసిన వారం రోజులే రైతు ఖాతాలో డబ్బులు జమ కావడం జరుగుతుందని వారు అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినకల రమేష్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మెరుగు సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర సతీష్ గౌడ్ డప్పు కాటి వెంకన్న నీలం వెంకన్న షేర్ రామకృష్ణ ఏకే ఖాన్ అనిల్ కమటం వెంకన్న ఐకెపి ఎపిఎం వీరన్న వెలుగు సిసి భీముడు సమ్మయ్య గ్రూపు సభ్యులు శోభ మమత ఉమారాణి నరసమ్మ మంగమ్మ అలివేలు జయమ్మ శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఆరబెట్టిన పసుపు గుర్తుతెలియని వ్యక్తులు అపహరణ

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 13*



ఆరుగాలం శ్రమించి పండించిన పసుపు పంటను దొంగిలించిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన తాటిపాముల ఆంజనేయులు కు చెందిన ఎకరం పసుపు ఉడకబెట్టి పది రోజుల క్రితం నెక్కొండ రోడ్డులోని తన వ్యవసాయ భూమిలో ఆరబెట్టాననీ శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అందులోనుండి సుమారు రెండు క్వింటాళ్ల పసుపు ఎత్తుకెళ్లారని దాని విలువ సుమారు 25,000 ఉంటుందని బాధిత రైతు వాపోయాడు ఇట్టి ఘటనపై ఆదివారం కేసముద్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

## రజతోత్సవ సభను విజవంతం చేయాలి.

*తొర్రూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త,*



ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్థిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చామకురి ఐయిలయ్య కోరారు. ఆదివారం మున్సిపాలిటీలోని 5వ వార్డులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మాజీ వార్డు కౌన్సిలర్ ధరావత్ సునీత జైసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయకుండా కాలాయాపాన చేస్తుందని విమర్శించారు.27న జరిగే సభకు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ శ్రీనివాసరావు నాయకులు కర్నె నాగరాజు, జంపన్న ,భీమానాయక్, నెహ్రు,భద్రు,సర్వర్,పూలు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల రిజర్వేషన్ ల ప్రధాత మండల్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :*
బలహీన వర్గాల రిజర్వేషన్ల ప్రదాత బిందేశ్వర ప్రసాద్ మండల్ అని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు కొనియాడినారు. కేయూ క్రాస్ రోడ్‌లో ఏప్రిల్ 13 మండల్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ మండల కమిషన్ సిఫారసుల మేరకే కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాలలో ఓబీసీలు 27 శాతం రిజర్వేషన్లు




పొందుతున్నారని అభిప్రాయపడ్డారు. దేశంలోని ఓబీసీల సమగ్ర అభివృద్ధి కోసం మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే ఒక్క రిజర్వేషన్ల సిఫారసు తప్ప కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మండల్ కమిషన్ రిపోర్ట్ లోని మొత్తం సిఫారసులను అమలు చేయటానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు మండల్ కమిషన్ రిపోర్ట్ లోని సిఫారసులను అమలు చేయకుండా తొక్కి పెట్టినాయంటే బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వాల వైఖరిని అర్థం చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా జాతి ఆధారిత జనగణన జరగాలని మండల కమిషన్ రిపోర్ట్ లో పేర్కొంటే ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం కులగణన చేయడానికి ముందుకు రాకపోవటం శోచనీయం. కేయూ క్రాస్ రోడ్ లో మండల్ విగ్రహం ఏర్పాటు కి జిల్లా అధికార యంత్రం సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసినారు మండల్ వర్ధంతి కార్యక్రమంలో బీసీ నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్ సతీష్ వేణు చారి, రాము వినయ్ చారి డాక్టర్ శ్రావణ్ కుమార్, శ్రీను పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే పరువునష్టదావా వేస్తారా...?

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :*
బిఆర్ఎస రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డికి గ్రూప్-1 అవకతవకలపై ప్రశ్నించినందుకు టీజీపీఎస్సీ పరువు నష్టం దావా నోటీసులు ఇవ్వడాన్ని కేయూ బీఆర్ఎస్వీ నాయకత్వం తీవ్రంగా ఖండించింది. తెలుగు మీడియంలో గ్రూప్-01 పరీక్ష రాసిన అభ్యర్థులకు జరిగిన అన్యాయం విషయంలో కేయూ బీఆర్ఎస్వీ స్పందించి న్యాయం చేయాలని రాకేష్ రెడ్డి అభ్యర్థుల పక్షాన డిమాండ్ చేసినందుకు ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని కేయూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర సీనియర్ నాయకులు డా పాలమాకుల కొమురయ్య, కత్తెరపల్లి దామోదర్ కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలను తప్పుబట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగ్రూప్-1 పరీక్షలో 563పోస్టులలో టాప్ 500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా లేకపోవడం ఏంటని. 46 పరీక్షా కేంద్రాల్లో కేవలం 2 సెంటర్ల లోనే 74మంది టాపర్లు ఉన్నారు. కొన్ని సెంటర్లలో ఒక్క టాపర్ కూడా ఎందుకు లేరని. ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన అభ్యర్థులు పరీక్షలు రాస్తే కొన్ని సెంటర్లలో 10పాస్ అయితే, ఇంకొన్ని సెంటర్లలో 0.2 పాస్ అయ్యారు. ఈ అంతరం ఎలా సాధ్యం? పక్కపక్క రూల్ నంబర్లకు సుమారుగా 1300 మందికి ఒకే రకమైన ఫలితాలు ఎలా వస్తాయి? ఇదెలా సాధ్యం అయిందని కఠినమైన ప్రిలిమ్స్ పాస్అయి వచ్చిన అభ్యర్థులకు ఫైనల్స్ లో 1, 2 ,3 , 6, 9 మార్కులు రావడం ఏంటని సహేతుకంగా ప్రశ్నిస్తే నోటీసులు ఇవ్వడం, కేసులు పెడతామని బెదిరించడం దారుణం అన్నారు. తెలంగాణలో పుట్టిన ప్రతీ బిడ్డలో తిరుగుబాటు తత్వం ఉంటుందని, ఈ గడ్డ తిరుగుబాటు తెగింపుకు పుట్టినిల్లని అన్నారు. కాబట్టి, టీజీ పీఎస్సీ విద్యార్థి, నిరుద్యోగుల పక్షాన కొట్లాడుతున్న మా పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డికి అందరి మద్దతు ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి కేసులు, ఉద్యమాలు కొత్త కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా తీళిళీజు కో ఆర్డినేటర్ డా. అరూరి రంజిత్ కుమార్, నాయకులు కొనుకటి ప్రశాంత్, సాగర్, రాహుల రమేష్. సురేష్. సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య బోధనకు కృషి..

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**కాటారం మండలంలో 325 డ్యూయల్ బెంచీల పంపిణీ**

*కాటారం, ఏప్రిల్ 13,*
ప్రభాతవాప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన,నాణ్యమైన విద్యా భోదనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం కాటారం మండలంలో 325 డ్యూయల్ డెస్క్ బెంజీలు పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



325 డ్యూయల్ డెస్క్ లను 5 గ్రామంలోని పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులై ఉపాధ్యాయులున్నారని, తల్లిదండ్రులు తప్పనిసరి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నమోదును బట్టి ఆయా పాఠశాలలను వసతి గృహాలుగా మార్చుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు నమోదు మంచిగా ఉన్న పాఠశాలల విద్యార్థులను ఇతర రాష్ట్రాలకు స్టడీ టూర్ కు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల.ప్రత్యేక అధికారి డిఆర్డీఓ నరేష్, డీఈఓ రాజేందర్ తదితరులు. పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

*జనగామ టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :*
జనగామ జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నేడు(సోమవారం) డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతిసందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు భూరనర్సయ్య గౌడ్ హాజరయ్యారు. బైక్ ర్యాలీని జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంతం నుంచి జెండా ఊపి ప్రారంభించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద



రేపటి అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశ్వకర్మ పథకం రాష్ట్ర కన్వీనర్ భూర నర్సయ్య గౌడ్‌కు విశ్వకర్మ పథకం కింద పేర్లు వచ్చిన వారికీ త్వరగా లబ్ది చేకూరెలా చేయాలనీ వేలేరు బీజేపీ మండలపార్టీ అధ్యక్షులు రాజు యాదవ్ కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు కేవీఎల్ఎన్. రెడ్డి, ఉడుగుల రమేష్, శివరాజ్‌యాదవ్, బీజేపీ జిల్లా కారనయదర్శి ధరవాత్ రాజునాయక్, డాక్టర్ కల్నల్ భిక్షపతి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పసుల అశోక్ తోపాటు జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతిని గోదావరిఖని బస్టాండ్ ఎదురుగా గల విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో అపూర్వ ముద్ర వేసిన మహానీయుడు!! శ్రీపాద రావు అని, అజాతశత్రువు, అందరి వాడని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన సుపరిచిత నాయకుడని అన్నారు. ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, నాయకులు బెంద్రం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

*గూడూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఇఫ్టూ జాతీయ ప్రధాన కార్యదర్శి, అమరుడు ముక్తార్ పాషా స్థూపావిష్కరణ, ఏప్రిల్ 15



న బయ్యారం, కొత్తపేట గ్రామాల్లో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలనీ కోరుతూ స్థానిక పార్టీ కార్యాలయంలో, మచ్చర్ల, బొద్దుగొండ గ్రామాలలో ఆదివారం ఆ పార్టీ నాయకులు వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజ్జి లింగన్న మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని ధారబోసిన పాషా మరణం కార్మిక ఉద్యమం కి ఒక తీరని లోటు అన్నారు. ఆయన స్థూపవిష్కరణ, బయ్యారం లో భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొట్టెం అచ్చన్న, సమ్మన్న, కొట్టెం వజ్జయ్య, అడ్డురీ వెంకన్న, కాడబోయిన నర్సయ్య, పగిడిపాల రామనాదం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండలానికి చేరుకున్న మహనీయుల స్ఫూర్తి యాత్ర

*పర్వతగిరి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*
వరంగల్ జిల్లా వర్ధన్నపేల నియోజకవర్గం పర్వతగిరి మండలంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహనీయుల స్ఫూర్తి యాత్ర ఆదివారం పర్వతగిరి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాత్రను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ రాజు, టిఎమ్మార్పిఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బొట్ల రమేష్, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, హ్యూమన్ రైట్స్ కన్వీనర్ గారే జయరాజు, స్వేరోస్ నాయకులు జంగిలి యాకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5 బాబు జగ్జివన్ రామ్, ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల స్ఫూర్తి యాత్రను వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రారంబించడం జరిగిందని ఈ యాత్ర ఆదివారం పర్వతగిరి మండలానికి చేరుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం దౌలత్ నగర్ అంబేద్కర్ అధ్యక్షులు బర్ల రాజశేఖర్, యాకయ్య, సంకినేని సునీల్, చిన్నపెల్లి శ్రావణ్, మల్లయ్య, శ్రీనివాస్, సురేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# దివంగత నేత మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆశయ సాధనకు కృషి

**-నిష్పక్షపాతంగా రాజీవ్ యువ వికాస పథక లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలి..**

**-గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాం..**

**-రూ.50లక్షలతో నిర్మించిన కాటారం గ్రామపంచాయతీ భవనం ప్రారంభం**

**-మహిళా సంఘాలకు రూ.3,12,64,235 రూపాయల చెక్కు అందజేత**

**-సరస్వతి పుష్కర పనులకు రూ.35 కోట్లతో అభివృద్ధి పనులు**

**-నాలుగు మండలాలకు వైకుంఠ రథాల అందజేత..**

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



కాటారంలోని శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాటారం గ్రామ పంచాయతి కార్యాలయంలో 50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనం, కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్, బ్యాడ్మింటన్ కోర్టు, ఒపెన్ జిమ్, క్రికెట్ నెట్) శంకుస్థాపన, రూ.14లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్, రూ.2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్ వరకు, రూ.3కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, రూ.3కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ, బూడిదపల్లి వరకు బీటీ రోడ్డు, రూ.2కోట్లతో గుండ్రాత్‌పల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు, రూ.కోటి 90లక్షలతో కాటారం మండలంలోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మరియు 2005 మహిళా సంఘాలకు రూ.3,12,64,235ల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపనలు, పంపిణీ చేశారు. అంతకుముందు కాటారం, మహాముత్తారం, మలహర్‌రావు, మహాదేవపూర్ మండలాలకు వైకుంఠ రథాలకు అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందచేశారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ సిఎస్ఆర్ నిధులు రూ.20లక్షలతో అందించిన అంబులెన్స్ పలిమెల మండలానికి మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అందచేశారు. మాజీ







సభాపతి శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి కంటి అద్దాలను పేషెంట్లకు అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మలహర్ రావు, పలిమెల మండలాలకు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ధన్వాడ పాఠశాలలో 100 డెస్క్ బెంచ్‌లను కాటారం మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజలు చాలా సార్లు తన దృష్టికి తెచ్చారని, అవన్నీ నేడు నెరవేర్చే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. పిల్లలను బాగా చదివించాలని ఆ క్రమంలో అన్ని హంగులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలని పథకం వివరాలను వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని, మిగిలిన వాటా బ్యాంకు లేదా లబ్ధిదారులు చెల్లించాలని సూచించారు. పథకాన్ని నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని సూచించారు. మీరు మరో 10 మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు. మే 15 నుండి 26వ తేది వరకు జరుగనున్న సరస్వతి పుష్కర పనులను 35 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. టెంట్ సిటి ఏర్పాటు ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. తన తండ్రి శ్రీపాదరావు రావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ఈ క్రమంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఎంపీడీవో అడ్డూరి బాబు, తహసిల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ నాయకులు కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, భూపెల్లి రాజు, రఘురాం, బాసాని రఘువీర్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, పసుల మొగిలి, కడారి విక్రమ్, కుంభం రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, చీర్ల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సరైన రోగ నిర్ధారణ కేంద్రాన్ని ఎంచుకోవడం ముఖ్యం

**డిఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్.**

*తొర్రూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త,*

ఆరోగ్య విషయానికి వస్తే సరైన రోగ నిర్ధారణ కేంద్రాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని డిఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్ అన్నారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్ రోడ్డులో ఎస్ఎస్ క్లినికల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ కిన్నెర స్వాతి,డాక్టర్ కత్తి సంపత్ ఆధ్వర్యంలో అత్యాధునికి పరికరాలతో ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు.వివిధ వైద్య పరిస్థితులు అనారోగ్యాలను గుర్తించడానికి ఈ ల్యాబ్‌లు సహాయపడుతాయని ఇవి వైద్యులచే రోగి యొక్క వైద్య చరిత్రను సేకరిస్తారన్నారు.అనంతరం డాక్టర్ కత్తి సంపత్ మాట్లాడుతూ రోజు రోజు అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు అందుబాటు ధరలో ఖచ్చితమైన వైద్య పరిక్షలు నిర్వహించేందుకు ఖర్చుకు వెనకాడకుండా సాంకేతిక పరికరాలతో



రోగ నిర్ధారణ పరిక్షలు చేయాలనే లక్ష్యంతో ల్యాబ్‌ను ప్రారంభించామని అన్నారు.అనేక రకాలైన పరిక్షలు అతి తక్కువ ధరలో చేస్తామని తెలిపారు.కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్,డాక్టర్ కె రాజేందర్ రెడ్డి,డాక్టర్ కె యాదగిరి రెడ్డి,చాంభర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్,మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన జగ్గారావు,డాక్టర్ మనోహర్ష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాబండ్లతో తరలిన బిజెపి కార్యకర్తలు

*చెన్నారావుపేట,ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కళ్యాణ వేడుకలకు బిజెపి కార్యకర్తలు,నాయకులు ప్రభాబండ్లతో తరలివెళ్లారు.గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ మేరకు ఈడిగడ్డి తండా గ్రామంలో బిజెపి కార్యకర్త భూక్యా హరీష్ మేకపోతులతో ప్రభాబండిని రూపొందించారు.పూజ కార్యక్రమం అనంతరం ప్రభాబండిని ఆలయం వద్దకు తీసుకువెళ్లి గుడి చుట్టు ప్రదర్శించారు.ఇందుకోసం భక్తులు ఆ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సంగెం శంకర్, జిల్లా కౌన్సిల్‌మెంబర్ దుంకదువ్వ రంజిత్, బూత్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, సుమన్, లింగాపురం బూత్ అధ్యక్షులు చీకటి చిరంజీవి, బక్కతట్ల రవీందర్, సన్నీ, కల్నాయక్ తండా నరేష్, రాజు, లచ్య, భాను, హర్యానాయక్, కిషన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

